


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

చిత్తూరు తిరుపతి

గురువారం 13 నవంబర్ 2025

పేజీలు 13


## మద్యం గొలుసు దుకాణాలపై ఉక్కుపాదం



2లో..

**గూడూరు, మేజర్‌న్యూస్**

మద్యం గొలుసు దుకాణాలపై అబ్కారీ శాఖ అధికారులు చర్యలు మొదలు పెట్టారు. ప్రభుత్వం నిర్ణయం మేరకు గొలుసు దుకాణాలను అరికట్టేందుకు ప్రత్యేక దాడులు నిర్వహణకు సమాయిత్తం అవుతున్నారు. రెండు రోజుల క్రితం అబ్కారీ అధికారులు అంతర్గత సమావేశంలో తీవ్ర స్థాయిలో చర్చలు సాగినట్లు తెల్సింది. నెల రోజుల క్రితమే ప్రభుత్వ ఆదేశాల మేరకు మద్యం దుకాణాల నుంచి గొలుసు దుకాణాలకు సరఫరాను నియంత్రించడం విశేషం. మద్యం దుకాణదారులు ప్రభుత్వం నుంచి వచ్చిన ఉత్తర్వుల మేరుకు అప్పట్లోనే గొలుసు దుకాణాలకు తమకు సంబంధం లేదని స్పష్టం చేశారు. దుకాణాదారులు తమకు సంబందం లేదని తెలిపినా గొలుసు దుకాణాలకు మద్యం విక్రయాలు మాత్రం ఆపక పోవడం విశేషం. మద్యం మీ వద్ద పట్టుకుంటే తమకు సంబంధం లేదని దానికి బాధ్యత మీదే అంటూ చేతులు దులుపుకుని మద్యం విక్రయాలు యధేచ్ఛగా సాగిస్తున్నారు. అయితే గొలుసు దాకాణాలకు మాత్రం దొంగచాటుగా మద్యం విక్రయాలు చేస్తూ గల్లా నింపుకుంటున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. అదీ గొలుసు దుకాణాలకు రూ.10 ఎక్కువ వసూలు చేసుకోవడం విశేషం.



## ఎస్వీబీసీ నిర్వహణపై టిటిడి ఈవో సమీక్ష

**తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్:**

శ్రీ వేంకటేశ్వర భక్తి ఛానల్ ద్వారా ప్రపంచ వ్యాప్తంగా ఉన్న శ్రీవారి భక్తులకు మరింత నాణ్యంగా ప్రసారాలు అందించేందుకు, ఉద్యోగులు ప్రణాళికాబద్ధంగా విధులు నిర్వహించేందుకు, పాలన పారదర్శకంగా ఉండేలా, వ్యవస్థలను మరింత బలోపేతం చేసేందుకు చర్యలు చేపట్టినట్లు టిటిడి ఈవో అనిల్ కుమార్ సింఘాల్ తెలిపారు. టిటిడి పరిపాలనా భవనంలోని ఈవో ఛాంబర్ లో జరిగిన ఎస్వీబీసీ బోర్డు మీటింగ్ లో సంబంధిత అధికారులతో బుధవారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ, ఎస్వీబీసీలోని మానవ వనరులు, ఆర్థిక వ్యవహారాలు, ఉత్పత్తి, సరఫరా, నిల్వలు తదితర విభాగాల అంశాలను ఒకే సమగ్ర సాఫ్ట్ వేర్ వ్యవస్థలో సమన్వయం చేసేందుకు సంస్థ వనరుల సమగ్ర ప్రణాళికా వ్యవస్థను (ఎంటర్ ప్రైజ్ రిసోర్స్ ప్లానింగ్) తీసుకురావాలని సూచించారు. అంతేకాక, ఇప్పటి వరకు ఎస్వీబీసీలో ఫైల్స్ ను భౌతికంగా తీసుకువచ్చి రోజువారి, నెలవారీ కార్యక్రమాలకు సంబంధించి అనుమతులు తీసుకుంటున్నారని, ఇకపై తదితర అంశాలను ఈ - ఆఫీస్ ద్వారా

మిగతా 2లో..



8లో

## జిల్లాలో ఆహార కమిషనర్ సభ్యుల ఆకస్మిక తనిఖీలు

## వి.కోట మేజర్ పంచాయితీ సర్పంచ్ రేసులో జి.యస్.మధు



ప్రజలతో మమేకమై సేవా కార్యక్రమాల్లో ముందంజ

8లో..

## 30లోపు ఇళ్ల నిర్మాణాలకు దరఖాస్తుల ప్రక్రియ పూర్తిచేయాలి



4లో

మొదటిపేజీ తరువాయి వార్తలు

## మద్యం గొలుసు దుకాణాలపై ఉక్కు పాదం

గొలుసు దుకాణాలకు దుకాణాల్లో మద్యం ఇచ్చే సమయంలో క్యూఆర్ కోడ్ లేబుల్ తొలగించి తమకేమి సంబంధం లేదని బుకాయిస్తున్నట్లు తెల్సింది. దుకాణాల్లో లేబుల్ తొలగించి విక్రయాలు సాగిస్తున్న దుకాణ దారుల అడ్డగోలు తీరు వలనే గొలుసు దుకాణాలు విచ్చలి విడిగా వెలుస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. గొలుసు దుకాణాల్లో లభిస్తున్న మద్యం లేబుల్ లేకుంటే వారికి ఎక్కడి నుంచి వస్తుందో ఎక్సైజ్ అధికారులు ఆరా తీసి దుకాణాలపైనా కేసులు బనాయిస్తే విక్రయాలు ఆగే అవకాశం ఉటుందని పేర్కొంటున్నారు. లేబుల్ తొలగించినంత మాత్రాన మద్యం దుకాణదారులు సత్యహరిశ్చంద్రులైపోతార అని ప్రశ్నిస్తున్నారు. ఎక్సైజ్ అధికారులు అన్నీ తెలిసే కేవలం మామూళ్ల కోసమే వారిని వదలి వీరిపై కేసులు బనాయిస్తున్నారన్న ఆరోపణలు వస్తున్నాయి. మద్యం దుకాణాల జోలికి వెళకుండా గొలుసు దుకాణాలను లక్ష్యం చేసుకోవాలన్నట్లు అధికారులు నిర్ణయం తీసుకున్నట్లు తెల్సింది. గొలుసు దుకాణాలను అరికట్టడం మంచిదే అయినా మద్యం దుకాణదారుల అత్యాశకు గొలుసు దుకాణదారులను బలి చేయడంపై విమర్శలు వ్యక్తం అవుతున్నాయి.

## ఎస్వీబీసీ నిర్వహణపై టిటిడి ఈవో సమీక్ష



నిర్వహించే ప్రక్రియ ను చేపట్టాలన్నారు. ఈ – ఆఫీస్ ద్వారా సాంకేతికత సేవలను సంస్థలో అమలు చేయడం ద్వారా రికా ర్డులను పటిష్టంగా, వ్యవస్థలు నిర్మాణా త్మకంగా మార్చవచ్చ న్నారు. ఎస్వీబీసీలో ఆర్థిక అంశాలను ఎప్పటికప్పుడు అంచనా వేసేందుకు ప్రభుత్వం నుండి లేదా అటానమస్ సంస్థ నుండి ప్రత్యేకంగా అకౌంట్స్ ఆఫీసర్ ను నియమించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్వీబీసీ ఇంఛార్జీ సీఈవో డి. ఫణికుమార్ నాయుడు, ఎఫ్ఏ అండ్ సీఏవో ఓ. బాలాజీ తదితర అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడికి సన్మానం




**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సంఘం బుధ వారం రాస్ బిల్డింగ్‌లో సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర నాయకులు కె.ఆర్.సూర్య నారాయణ పాల్గొన్నారు.తిరుపతిలో ఉద్యోగుల సంఘం తరపునతిరుపతి జిల్లా పర్యటనలో భాగంగా విఆర్ఓఅసోసియేషన్ తిరుపతి జిల్లా అధ్యక్షులు గూడాల చెంగల్ రాయలుబోకేఇచ్చి శాలువా కప్పి మర్యాదపూర్వకంగా కలవడం జరిగినది. ఈ యొక్క సమావేశంలో రాష్ట్రవ్యాప్తంగా వీఆర్వోలకు సంబంధించిన పలు అంశాలపై చర్చించడం జరిగినది. ఉద్యోగుల సమస్యపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని తెలియజేశారు. ఈ సమావేశంలో ప్రభుత్వ ఉద్యోగులు , ఉద్యోగ సంఘ నాయకులుపాల్గొన్నారు.

## కూరపాటి శంకర్ రెడ్డికి 1+1 సెక్యూరిటీ



**సత్యవేడు, మేజర్ న్యూస్:** సత్యవేడు నియోజకవర్గ టీడీపీ ప్రోగ్రాం కో ఆర్డినేటర్‌గా బాధ్యతలు చేపట్టినప్పటి నుండి నియోజకవర్గంలో చురుకుగా తిరుగుతున్న విషయం తెలిసిందే.ఇందులో భాగంగా నియోజకవర్గంలో పర్యటిస్తున్న శంకర్ రెడ్డిని టార్గెట్ గా చేసుకొని ఓ వర్గం నియోజకవర్గంలో గందరగోళ పరిస్థితులను సృష్టించే ప్రయత్నం చేస్తున్నారు అని అధిష్టానానికి సమాచారం అందడంతో శంకర్ రెడ్డి భద్రతా కారణాల దృష్ట్యా 1+1 గన్ మాన్ లను ఏర్పాటు చేయడం జరిగింది.దీనిని బట్టి అధిష్ఠానం సత్యవేడు నియోజకవర్గంపై గట్టిగానే దృష్టి పెట్టినట్టు తెలుస్తుంది.

## పాఠశాలకు వెళ్లాలంటే మురుగులో అడుగు వేయాల్సిందే..



**కార్వేటినగరం, మేజర్ న్యూస్:** కార్వేటినగరం మండలం కేఎం పురం పంచాయతీలో రోడ్డుపై మురికి నీరు ప్రవహించడంతో ఆ మురికి నీరు తొక్కుకుంటూ విద్యార్థులు పాఠశాలకు వెళ తున్నారు. కేఎం పురం ఆదర్శ పాఠశాల ముందు ప్రతిరోజు మురికి నీటి ప్రవాహం తో విద్యార్థులు అవస్థలు పడుతున్నారు. పాఠశాలలో సుమారు 80 మంది విద్యార్థులు 5 మంది ఉపాధ్యాయులు ఉన్నారు. పాఠశాల ముందర ప్రతిరోజు గ్రామం లోని మురికి నీరు రోడ్డుపైనే ప్రవాహంల ప్రవహి స్తున్నది. ఈ మురికి నీటిలో నడుచుకుంటూనే విద్యార్థులు పాఠశాలకు వెళ్లవలసినటువంటి పరిస్థితి ఉన్నది. దీని వలన విద్యార్థులు అనారో గ్యానికి గురవుతున్నారు. ఇక వర్షం పడితే వర్షం నీరు మొత్తము పాఠశాల ముందరే నిలిచిపోయి విద్యార్థులు చాలా ఇబ్బందికి గురవుతున్నారు. దయచేసి అధికారులు స్పందించి దీనికి తగిన పరిష్కార మార్గాలను చూప గలరని గ్రామస్తులు విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

## ప్రభుత్వ పాఠశాలలను సందర్శించిన జిల్లా ప్రాజెక్ట్ కోఆర్డినేటర్



**తడ, మేజర్‌న్యూస్:** తడ మండలంలోని పీఎంశ్రీ పాఠశాల ఐన ఏపీ మోడల్ స్కూల్, అక్కంపేటలో వున్న పాఠశాలలను బుధవారం జిల్లా అదనపు ప్రాజెక్టు కోఆర్డినేటర్, సమగ్ర శిక్షా, తిరుపతి జిల్లా గౌరీ శంకర్, అకడమిక్ మానిటరింగ్ అధికారి శివ శంకరయ్య సందర్శించారు. ఇందులో భాగంగా పాఠశాల ఆవరణం లోని బాలికల వసతి గృహం పునర్నిర్మాణంనకు ప్రతిపాదనలు పంపుతున్నట్లు తెలియజేశారు. వీరి వెంట మండల విద్యాశాఖ అధికారి శ్రీ మల్లికార్జున రావు, ప్రిన్సిపాల్ మోహన్ రెడ్డి మరియు సిఆర్ ఎంటి గోపినాథ్ పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తిలో పేదల గృహ ప్రవేశంలోఎమ్మెల్యే బొజ్జల



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** పట్టణం శుఖ బ్రహ్మాశ్రమం వద్ద హేమంత్ కుమార్ ప్రభుత్వం మంజూరు చేసిన ఇల్లు గృహప్రవేశం కార్యక్రమంలో ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి పాల్గొన్నారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రతి పేదవాడికి సొంతిల్లు ఉండాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు లక్ష్యంగా చేసుకొని ముందుకు పోతున్నారు. ఒకే రోజు పేదలకు 3 లక్షలు ఇళ్ళ గృహ ప్రవేశాలు ఇదొక చరిత్ర అని అన్నారు. కూటమి పాలనలో పార్టీలకతీతంగా అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందాలని తెలిపారు. పేదలకు సీఎం చంద్రబాబు నాయుడు మేలు చేస్తుంటే జగన్ ఓర్వలేక పోతున్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నిమోనియాపై అవగాహన ర్యాలీ




**పుంగనూరు, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని భీమ గాని పల్లి హెల్త్ క్లినిక్ నందు డాక్టర్ పవన్ కుమార్ ఆధ్వర్యంలో న్యుమోనియా వ్యాధిపై అవగాహన ర్యాలీని బుధవారం నిర్వహించారు. వారు మాట్లాడుతూ న్యూమోనియా వ్యాధి ప్రాణంతకం అని వాటి లక్షణాలు తీవ్ర జ్వరం, జలుబు,దగ్గు,శ్వాస సమస్య, డొక్కలు ఎగుర వేయడం, సాధారణ మందులతో తగ్గకపోవడం, చిన్న పిల్లలలో న్యూమోనియా వ్యాధి నివారణకు న్యూమోకాకల్ టీకా వేయించుకోవాలని ప్రైవేట్ ఆసుపత్రిలో ఈ టీకా డోసు ఖరీదు 5000 రూపాయలు. ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచితంగా 3డోసులు వేస్తున్నారని తెలిపారు. చిన్నపిల్లలు, వయోవృద్ధులు, దీర్ఘకాళిక వ్యాధులు గల వారికి, ధూమపానం చేయువారికి ఈ వ్యాధి త్వరగా వచ్చే అవకాశం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిహెచ్ఇఒ మురళీ బాబు ఆరోగ్య అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీ శక్తి పీఠంలో శ్రీ మృత్యుంజయ కాల భైరవ హోమము



**రామచంద్రపురం, మేజర్ న్యూస్:** రామచంద్రపురం మండలం లోని రాయల చెరువు లో వెలసియున్న శ్రీ శక్తి పీఠం నందు బుధవారంశ్రీ కాలభైరవ నవరాత్రుల ఉత్సవాల లో భాగంగా శ్రీ కాలభైరవ జయంతి సందర్భంగా కుర్తాళం సిద్దేశ్వరీ పీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ సిద్దేశ్వరానందభారతీ మహాస్వామి దివ్య సమక్షంలో మంత్ర మహేశ్వరి శ్రీ శక్తి పీఠాధీశ్వరి మాతాజీ శ్రీ శ్రీ శ్రీ రమ్యానందభారతి స్వామినీ ఆధ్వర్యంలో శ్రీ కాలభైరవ స్వామి కి పంచామృత అభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆనంతరం శత సహస్ర మాషచక్ర (లక్ష మినప గారెలతో) నిర్వహిస్తున్న హోమాలలో భాగముగా ఎనిమిదవ రోజు 11,116 మాషచక్ర ములతో కాల, అకాల మృత్యుగండములను తొలగించి దీర్ఘాయువును ప్రసాదించే శ్రీ మృత్యుంజయ కాల భైరవ హోమము నిర్వహించారు. పూజ్య మాతాజీ వారు, పూజ్య స్వామివారికి 500 కేజీల వివిధ రకాల పుష్పాలతో పుష్పాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అందరూ భక్తుల చేత పుష్పాలను సమర్పించే మహాభాగ్యాన్ని కల్పించడం విశేషం. ఈ కార్యక్రమనికి దేశ విదేశాల నుండి విశేష సంఖ్యలో భక్తులు పాల్గొని గురువుల, దేవతల అనుగ్రహమును పొందారు. అందరికీ అన్న ప్రసాద వితరణ చేయడము జరిగినది ఈ కార్యక్రమంలో శ్రీ శక్తి పీఠం ఆలయ వ్యవస్థాపకులు కార్యనిర్వాహకులు కార్యకర్తలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## విజయంలో మెగా జాబ్ మేళా

**చిత్తూరు ప్రతినిధి, మేజర్ న్యూస్:** నగరంలోని స్థానిక సుందర రాజపురం నందు గల విజయం ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో ఈనెల 13వ తేదిన ఉదయం 9:30 నుంచి నిర్వహించడం జరుగుతుం దని విజయం విద్యాసంస్థల అధినేత తేజం మూర్తి ఓ ప్రకటనలో తెలియజేశారు. 24/7, క్యాడ్ మ్యాక్స్, ఇండో మైమ్ లాంటి సంస్థలు 2024- 25 సంవత్సరాలలో డిగ్రీ ఎంబీఏ ఎంసీఏ పూర్తి చేసిన విద్యార్థులకు, ప్రస్తుతం డిగ్రీ మూడవ సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు ఈ జాబ్ మేళాలో పాల్గొనవచ్చు, దీనికి ఎలాంటి ప్రవేశ రుసుము లేదు కావున అర్హత గల ప్రతి విద్యార్థి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని విజయం విద్యాసంస్థల అధినేత డాక్టర్ తేజోమూర్తి తెలియజేశారు.

## తుర్లపల్లి పంచాయతీలో స్వామిత్వా గ్రామసభ



**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** స్వామిత్వా కార్యక్రమంలో భాగంగా బుధవారం పెద్ద పంజాణి మండలం తుర్లపల్లి గ్రామపంచా యతీ టి.కొత్తూరు, మల్లసముద్రం గ్రామా లలో ప్రత్యేక గ్రామసభలు నిర్వహించినట్లు పెద్దపంజాణి ఎంపీడీవో బాలాజీ తెలిపారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక గ్రామసభలో గ్రామస్తులకు చెందిన స్థలాల గురించి వివరములు తెలియజేశామన్నారు. ఈ ప్రత్యేక గ్రామసభలలో డిప్యూటీ ఎండిఓ శారదాదేవి, పంచాయతీ కార్యదర్శి శివ శంకర్, ఇంజనీరింగ్ అసిస్టెంట్ మహేష్, సర్వేయరు జగదీష్, సిబ్బంది పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు



**కోట, మేజర్‌న్యూస్:** కోట పట్టణంలో బుధవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తికి గాయాలయ్యాయి. కోట కోట క్రాస్ రోడ్డు మధ్య ఈ ప్రమాదం జరిగింది.ఆటో ఢీకొనడంతో వ్యక్తి గాయపడ్డాడు. క్షతగాత్రుడిని చికిత్స నిమిత్తం కోట ప్రభుత్వాసుపత్రికి తరలించారు. రోడ్డుమీద ఆవును తప్పించబోయి ఆటో ఓ వ్యక్తిని ఢీకొడంతో శ్యామసుందరం గ్రామానికి చెందిన వెంకటేశ్వర్లు అనే వ్యక్తి గాయపడ్డారు.

## సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్‌పై శిక్షణ

**కుప్పం,మేజర్ న్యూస్:** కుప్పం మున్సిపాలిటీ కార్యాలయంలో సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ పై సచివాలయ సిబ్బంది, డ్వాక్రా మహిళలు, సంఘ మిత్రులకు శిక్షణా కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ సోమశేఖర్ మాట్లాడుతూ.. రానున్న రోజుల్లో చెత్త లేకుండా చేసి, పర్యావరణాన్ని కాపాడుతూ గ్రీన్ కుప్పంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నట్లు చెప్పారు. దీని పై ప్రజలకు అవగాహన కల్పించాల న్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ ఛైర్మన్ సెల్వరాజ్ , మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు, కౌన్సిలర్ సురేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ముక్కంటి హుండీ ఆదాయం రూ.2.2 కోట్లు



**శ్రీకాళహస్తి అర్బన్, మేజర్‌న్యూస్ :** శ్రీకాళహస్తీశ్వర ఆలయంలో బుధవారం హుండీ లెక్కింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. అక్టోబర్ 8 నుంచి నవంబర్ 12 వరకు 35 రోజుల్లో భక్తులు రూ. 2.2 కోట్లు సమర్పించారు. కాగా 59 గ్రాముల బంగారం, 599 కిలోల వెండి, వివిధ దేశాలకు చెందిన 132 కరెన్సీ నోట్లు అధికారులు గుర్తించారు. ఆలయ పాలకమండలి చైర్మన్ కొట్టే సాయి ప్రసాద్, ఈవో బాపిరెడ్డి, డిప్యూటీ ఈవో కృష్ణారెడ్డి, ఇతర అధికారులు నుండి లెక్కింపు కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.

## రోడ్డు పనులు వేగంగా పూర్తి చేయండి

**– నగర కమిషనర్ పి నరసింహ ప్రసాద్**



**చిత్తూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్:** నగర పాలక పరిధిలో కోకావాండ్ల ఊరు వెళ్లె రోడ్డు పనులను వేగంగా పూర్తి చేయాలని కమీషనర్ పి నరసింహ ప్రసాద్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. బుధవారం కమిషనర్ ఇంజనీరింగ్ అధికారులతో కలిసి రోడ్డు పనులను పరిశీలించారు. గ్రామస్థులు వినతి మేరకు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్, కలెక్టర్ సుమిత్ కుమార్ ఇటీవల రోడ్డును పరిశీలించి, రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేశారు. చిత్తూరు – తిరుపతి ప్రధాన రహదారి నుండి కోకావాండ్ల ఊరు వరకు 1.2కిలోమీటర్ల బీటీ రోడ్ నిర్మాణం చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం మట్టి పనులు పూర్తిచేసి గ్రావెల్ వర్క్ ప్రారంభించనున్నారు. ఈ పనులను కమిషనర్ తనిఖీ చేసి పలు సూచనలు ఇచ్చారు. పనుల్లో నాణ్యతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. కమిషనర్ వెంట ఎంఈ వెంకటరామి రెడ్డి, ఏసీపీ నాగేంద్ర, డీఈ రమణ, అమినిటీ, ప్లానింగ్ కార్యదర్శులు ఉన్నారు.

## ఇచ్చిన మాట నిలబెట్టుకునె సీఎం చంద్రబాబు



**నగరి మేజర్‌న్యూస్:** 12నెలల ఇమామ్, మౌజ్జన్ గౌరవ వేతనాల కొరకు 90 కోట్ల రూపాయలు విడుదల చేస్తూ జిఓ ఇవ్వటం జరిగింది. ఇమామ్ , మౌజ్జన్ గౌరవ వేతనాల కొరకు 90 కోట్ల రూపాయలు విడుదల చేసిన గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు, మంత్రులు నారా లోకేష్‌కి, ఎన్ ఎండి ఫరూక్‌కి, ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ కి ధన్యవాదాలు తెలియచేస్తున్న నగరి నియోజకవర్గంముస్లిం మైనారిటీ సెల్ సభ్యులు. నగరి నియోజకవర్గ టిడిపి ముస్లిం మైనార్టీ సెల్ అధ్యక్షులు ఏ. రఫీ అహ్మద్ గెట్ పుత్తూరు మసీదు మస్జిద్ ఏ ముఖద్దస్ ముతవల్లి మహమ్మద్ గౌస్, నగరి నియోజకవర్గ మైనార్టీ హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షులు ఎద్దుల హుస్సేన్ నగిరి నియోజకవర్గ అధికార ప్రతినిధి చాను చిత్తూరు పార్లమెంట్ మైనారిటీ సెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎస్.కే. షబ్బర్ , ఎస్. హమీద్ భాష నగరి నియోజకవర్గం టిడిపి తెలుగు యువత ఆర్గనైజ్ సెక్రెటరీ యూనిస్.

## మ్మెల్యే సుధీర్ రెడ్డి ని కలిసిన ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు మురళి రాయల్



**రేణిగుంట మేజర్‌న్యూస్:** రేణిగుంట ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మురళి రాయల్ కందుకూరి, యూనియన్ నాయకులు శ్రీ కాళహస్తి నియోజకవర్గ ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి ని మర్యాద పూర్వ కంగా కలిసి ఘనంగా శాలువాతో ఘ నంగా సత్కరించారు. త్వరలో నూత నగా ప్రారంభం కానున్న రేణిగుంట ప్రెస్ క్లబ్ కార్యాలయ ప్రారంభోత్సవానికి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ కార్యదర్శి మణి, శివ మూర్తి, రమేష్ రాజ, వినోద్, మహమ్మద్ మునిరామయ్య , సతీష్ , పలువురు పాత్రికేయులు పాల్గొన్నారు.

## ఓర్వలేకే జగన్ ఆరోపణలు ..

**తిరుపతి సిటీ,మేజర్‌న్యూస్ :** తిరుపతిలో 43 సంవత్సరాలుగా తెలుగుదేశం పార్టీ ప్రజలకు సేవ చేస్తూ పార్టీ కార్యాలయాన్ని నిర్మించుకొనుటకు స్థలాన్ని కేటాయించడాన్ని వైసిపి అధినేత, పులివెందుల ఎమ్మెల్యే జగన్మోహన్ రెడ్డి ఓర్వలేక తన సొంత పేపర్ అయిన సాక్షి పత్రికలో



తప్పుడు కథనాలు రాయిస్తున్నారని తిరుపతి టిడిపి సీనియర్ నేత,తిరుపతి పార్లమెంట్ అధ్యక్షుడు,యాదవ కార్పొరేషన్ చైర్మన్ గొల్ల నరసింహ యాదవ్ మండిపడ్డారు.బుధవారం స్థానిక ప్రెస్ క్లబ్ నందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉండగా అధికారాన్ని అడ్డం పెట్టుకుని 26 జిల్లాల లో 26 రాజమహల్ లాంటి పార్టీ కార్యాలయాలు నిర్మించుకోవచ్చు.కానీ టిడిపి తిరుపతిలో 43 ఏళ్లుగా ప్రజలకు సేవలు అందిస్తున్న కార్యాలయం లేకపోవడం బాధాకరమని, అలాంటి పార్టీకి కార్యాలయం నిర్మించుకోవడం తప్పెలా అవుతుందని నిలదీశారు.రాష్ట్ర ప్రభుత్వం టిడిపి కార్యాలయ నిర్మాణానికి చట్టబద్ధంగా స్థలం కేటాయిస్తే జగన్మోహన్ రెడ్డికి మింగుడు పడటం లేదని,దీనిని భూతద్దంలో చూస్తున్నారన్నారని చీత్కరించారు. రైతుల భూములు అక్రమంగా స్వాధీనం చేసుకొని పార్టీ కార్యాలయానికి స్థలం కేటాయించారని జగన్ సొంత పత్రికలో వచ్చిన కథనం పూర్తిగా అవాస్తవమన్నారు. ప్రస్తుతం టిడిపి పార్టీ కార్యాలయానికి కేటాయించిన స్థలం పక్కాగా ప్రభుత్వ స్థలమని ఆర్డిఓ నిర్ధారించిన తరువాత క్యాబినెట్ మంత్రివర్గ సమావేశంలో ఆమోదం తెలిపిన తర్వాతే కార్యాలయానికి ఆ స్థలాన్ని కేటాయించారని ఆయన వివరించారు. వైసీపీ నాయకులు తప్పుడు ఆరోపణలు చేస్తూ ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నారని దుయ్యబట్టారు. ఆఖరుగా ఆయన మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి అక్రమంగా చెట్లను నరికి చంద్రగిరి కోటల్లాగా రాష్ట్వవ్యాప్తంగా 26 పార్టీ కార్యాలయాలు నిర్మించలేదన్నారు.

## నివాసాలు లేని నిరుపేదలకు ఎన్టీఆర్ గృహ నిర్మాణ పథకం ద్వారా నూతన గృహాలు

**– ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్**



**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** నివాసాలు లేని నిరుపేదలకు ఎన్టీఆర్ గృహ నిర్మాణ పథకం ద్వారా నూతన గృహాలు నిర్మించి ఇవ్వడం జరుగుతోందని చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ తెలిపారు. చిత్తూరు నగర పాలక పరిధిలో తిమ్మసముద్రంలో బుధవారం నిర్వహించిన ప్రధానమంత్రి ఆవాస్ యోజన 1.0, ఎన్టీఆర్ గృహ నిర్మాణ పథకంలో భాగంగా నిర్మించిన గృహాల గృహప్రవేశాలు, మహిళలకు ఇంటి తాళాలు అప్పగించే కార్యక్రమంలో ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ , కలెక్టర్ సుమిత్ కుమార్ , చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ల ప్రసాద రావు తో కలిసి పాల్గొన్నారు. అన్నమయ్య జిల్లా రాయచోటిలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిర్వహించిన సామూహిక గృహప్రవేశాల కార్యక్రమాన్ని వర్చువల్ గా తిలకించారు. అనంతరం పండుగ వాతావరణంలో గృహప్రవేశాలు నిర్వహించి లబ్దిదారులకు ఇంటి తాళాలు అప్పగించారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన 2.0, ఎన్టీఆర్ గృహ నిర్మాణ పథకంలో భాగంగా లబ్దిదారులకు గృహ మంజూరు పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులతో మాట్లాడారు.ఈ కార్యక్రమంలో మేయర్ ఎస్ అముద, చుడా చైర్ పర్సన్ కఠారి హేమలత, మాజీ ఎమ్మెల్సీ బీఎన్ రాజసింహులు, కమిషనర్ పి నరసింహ ప్రసాద్, హౌసింగ్ అధికారులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## శ్రీసిటీని సందర్శించిన 'జాగృతి యాత్ర' బృందం

**– ఔత్సాహక పారిశ్రామికవేత్తలకు శ్రీసిటీ స్ఫూర్తిదాయకమంటూ ప్రశంస**

**సత్యవేడు, మేజర్ న్యూస్:** జాగృతి యాత్రా బృందానికి చెందిన 525 మంది సభ్యులు గురువారం సాయంత్రం శ్రీసిటీ సందర్శించారు. ఔత్సాహక పారిశ్రామికవేత్తలను తయారుచేసే లక్ష్యంతో ముంబై కి చెందిన జాగృతి సేవా సంస్థాన్ స్వచ్ఛంద సంస్థ ఏటా చేపట్టే ఈ జాగృతి యాత్ర, ప్రత్యేక రైలు ప్రయాణం ద్వారా దేశమంతా 8 వేల కిలోమీటర్లు పర్యటించి, వివిధ రంగాలలో ఆదర్శవంతులను (రోల్ మోడల్‌లు) కలుసుకుని వారితో సంభాషించడం ద్వారా యాత్రికులలో స్ఫూర్తి నింపుతుంది. శ్రీసిటీ డైరెక్టర్ (సిఎస్ఆర్) నిరీషా సన్నారెడ్డి యాత్రా బృందానికి సాదర స్వాగతం పలికి, పారిశ్రామిక కేంద్రం ప్రగతి, ప్రత్యేకతలను వివరించారు.పర్యటనలో భాగంగా యాత్రికులు శ్రీసిటీ పరిసరాలు, పారిశ్రామిక పురోగతిని నేరుగా వీక్షించడంతో పాటు పలు బ్యాచ్ లుగా విడిపోయి డైకిన్, బ్లూ స్టార్, లావాజ్జా, ఈ ప్యాక్, పెప్సికో, అంబర్, రాక్‌వర్త్, బెర్గెన్ పైప్ సపోర్ట్స్, ట్రాన్స్‌మిషన్, బ్రేక్స్ ఇండియా, డైకి అల్యూమినియం పరిశ్రమలను సందర్శించారు. శ్రీసిటీ ప్రపంచ స్థాయి మౌళిక సదుపాయాలు, వ్యాపారానుకూల వాతావరణం, సుస్థిర పర్యావరణ వ్యవస్థ, ఉపాధి, వివిధ రకాల ఉత్పత్తులు వారిని ఎంతగానో ఆకట్టుకున్నాయి.తమ బృందానికి సందర్శన అవకాశం కల్పించిన శ్రీసిటీ యాజమాన్యానికి జాగృతి సంస్థ సీఈఓ అశుతోష్ కుమార్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## నాయుడుపేటలో జనసేన పార్టీ కార్యాలయం ప్రారంభం



**నాయుడుపేట ,మేజర్ న్యూస్:** పట్టణంలోని శ్రీకాళహస్తి బైపాస్ రోడ్ లో జనసేన పార్టీ సూళ్లూరుపేట నియోజకవర్గ ఇన్చార్జ్, నాయుడుపేట ఏ ఎం సీ చైర్మన్ ఉయ్యాల ప్రవీణ్ ఏర్పాటుచేసిన నియోజక వర్గ జనసేన పార్టీ కార్యాలయాన్ని బుధవారం రాష్ట్ర హస్తకళ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పసుపులేటి హరిప్రసాద్, సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ లు ప్రారంభించారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ నాయకులు,వీర మహిళలు వారికి ఘన స్వాగతం పలికి,గజమాల వేసి సన్మానించారు.ఈ సందర్భంగా హస్తకళా అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పసుపులేటి హరిప్రసాద్ మాట్లాడుతూ నిబద్ధలతో పార్టీ ప్రతిష్ట కోసం కృషి చేసిన ఉయ్యాల ప్రవీణ్ సూళ్లూరుపేట నియోజకవర్గ జనసేన పార్టీ కార్యాలయాన్ని అన్ని అంగులతో ఏర్పాటు చేయడం అభినందనీయమని తెలియజేశారు. కార్యకర్తలకు అందుబాటులో ఉండి ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని సూచించారు. అనంతరం జనసేన పార్టీ కార్యాలయం వద్ద ఏర్పాటుచేసిన పార్టీ జెండాను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో నాయుడుపేట మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ రఫీ, జనసేన పార్టీ సీనియర్ నాయకులు అట్లూ కృష్ణారావు,నాయకులు గిండి సతీష్,బాలుశెట్టి, పలువురు జనసేన పార్టీ నాయకులు వీర మహిళలు పాల్గొన్నారు.

## 30 సంవత్సరాలుగా కలను నెరవేర్చిన విప్ థామస్



**ఎస్ఆర్‌పురం, మేజర్‌న్యూస్:** మండలంలోని మెదవాడ పంచాయతీ మెదవాడ దళితవాడలో సుమారు 30 సంవత్సరాలుగా అంగనవాడి కేంద్రం ఉంది అలాగే ప్రాథమిక పాఠశాల ఉంది మధ్యలో ఆ చిన్నారులు ఆట్లాడుకోవడానికి ఆటస్థలం లేదని చిన్నారుల తల్లిదండ్రులు, చిన్నారులు బాధపడుతూ ఉండేవారు. ఈ విషయాన్ని మెదవాడ గ్రామంలో ఉన్న యువత అందరూ ఏకమయ్యారు మా గ్రామానికి ఆటస్థలం కావాలి ఎమ్మెల్యే డాక్టర్ థామస్ సార్ మీ సహాయ సహకారాలు అందించాలని ఎమ్మెల్యే డాక్టర్ థామస్ ని కోరడంతో వెంటనే మెదవాడ గ్రామంలో ఉన్న అంగన్వాడీకి అలాగే పాఠశాలకు ఆటస్థలం కల్పించాలి అని రెవెన్యూ అధికారులకు పోలీసులకు పంచాయతీ కార్యదర్శి, ఎమ్మెల్యే ఆదేశాలు ఇవ్వడంతో వెంటనే అక్కడున్న కుంట పరంబోకు ప్రభుత్వ స్థలాన్ని చదును చేసి ఆట స్థలంగా చక్కదిద్దడంతో నేటి నుంచి విద్యార్థులు వివిధ రకాల ఆట పోటీలు ఆడుకుంటూ ఆనందంగా ఉత్సాహంగా ఆటస్థలంలో గడుపుతూ ఎమ్మెల్యే డాక్టర్ థామస్ సార్ కి కృతజ్ఞతలు ఆయన సేవలను ఎల్లప్పుడూ గుర్తించుకుంటాం అని మెదవాడ గ్రామ యువత, విద్యార్థి తల్లిదండ్రులు విద్యార్థులు తెలిపారు.

## చంద్రగిరిలో దారుణం

## వివాహేతర సంబంధమే చిన్నారి మృతికి కారణం

**– కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు...**

**చంద్రగిరి, మేజర్ న్యూస్ :** చంద్రగిరిలో దారుణం చోటు చేసుకుంది. వివాహేతర సంబంధం కారణంగా ఇద్దరు మహిళల మధ్య వివాదం ఓ చిన్నారి మృతికి కారణమైంది. దీనిపై చంద్రగిరి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. వివరాలు ఇలా ఉన్నాయి. అన్నమయ్య జిల్లా బి.కొత్తకోటకు చెందిన క్రిష్ణానాయక్ ప్రసన్నలకు 8 ఏళ్ళ క్రితం వివాహమైయింది. వీరు చంద్రగిరిలో మూలస్థాన ఎల్లమ్మ ఆలయం సమీపంలో ఉంటున్నారు. గత ఏడాది జూలై 31న క్రిష్ణానాయక్ మృతి చెందాడు. అప్పటికే ప్రసన్న గర్భవతి. పాప దీక్షి తాప్రియకు జన్మనిచ్చింది. ఇటీవల తిరుపతి కొర్లగుంటలో ఉంటున్న మిట్టపాలెంకు చెందిన సుబ్రమణ్యం, ప్రసన్నల మధ్య వివాహేతర బంధం ఏర్పడింది. ఈ విషయం తెలుసుకున్న సుబ్రమణ్యం భార్య ఉమ, మరో మహిళ దుర్గ మంగళవారం ప్రసన్న ఇంటికి వచ్చారు. గట్టిగా ఆమెతో గొడవ పడ్డారు. ఈక్రమంలో ప్రసన్నపై ఉమ దాడి చేసింది. అదే సమయంలో ఆమె చేతిలో ఉన్న ఏడాది బిడ్డ దీక్షితాప్రియకు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే చంద్రగిరి ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువచ్చారు. వైద్యులు పరీక్షించి చిన్నారి మృతి చెందినట్లు నిర్ధారించారు. పోలీసులు ఆసుపత్రికి చేరుకుని దీక్షితాప్రియ మృతదేహాన్ని పరిశీలించారు. ఎస్సై అనిత కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఇద్దరి మహిళలపై కేసు నమోదు చేశారు.



# 30లోపు ఇళ్ల నిర్మాణాలకు దరఖాస్తులు ప్రక్రియ పూర్తిచేయాలి

**ఇల్లు లేని వారు సచివాలయంలో ఇంజనీరింగ్ అసిస్టెంట్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తులు సమర్పించండి**

**చిత్తూరు ఎంపి దగ్గుమళ్ల ప్రసాద్‌రావు**



**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** ప్రధాన మంత్రి ఆవాస్ యోజన కింద రాష్ట్రంలో మూడు లక్షల గృహాలకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు రాయచోటి నుండి సామూహిక గృహ ప్రవేశాలు నిర్వహించారని చిత్తూరు ఎంపి దగ్గుమళ్ల ప్రసాద్ రావు పేర్కొన్నారు. బుధవారం చిత్తూరు నగర పాలక సంస్థ పరిధిలోని తిమ్మసముద్రంలో గృహ ప్రవేశ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చిత్తూరు ఎంపి హాజరు కాగా జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్, చిత్తూరు ఎంఎల్‌ఏ, చూడాచైర్మన్ కటారి హేమలత, మాజీ ఎమ్మెల్సీ రాజసింహులు, హౌసింగ్ పిడి ఎన్.సుబ్రమణ్యం, ఈఈ శంకరప్ప, ఏఈ శ్రీధర్ పాల్గొన్నారు. ఎంపి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇల్లులేని పేదవారికి ఇల్లు మంజూరు చేయాలనే ఉద్దేశ్యంతో ప్రధాన మంత్రి ఆవాస్ యోజన కింద గృహనిర్మాణానికి ఆర్థిక సహాయం అందిస్తుందన్నారు. ప్రభుత్వ భూములను చాలాకాలం తమ అనుభవంలో కలిగిన వారికి అనుభవ పత్రం మంజూరు చేయాలని, తద్వారా ఇంటి నిర్మాణానికి దరఖాస్తు చేసుకోగలరన్నారు. ఇంటి స్థలంలేని వారికి గ్రామ కంఠం, ప్రభుత్వ పోరంబోకు స్థలంలో అనుభవ పత్రాలను మంజూరు చేసేలా రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. గృహనిర్మాణాలకు నవంబర్ 30 వరకు కేంద్ర ప్రభుత్వం అవకాశం కల్పించిందని, ప్రాధాన్యతా క్రమంలో లబ్ధిదారులను గుర్తించి ఇల్లుమంజూరు చేయాలన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పిఎంఎవై 1.0 కింద ఇప్పటి వరకు పూర్తయిన 10,168 గృహాలకు ముఖ్యమంత్రి చేతుల మీదుగా గృహ ప్రవేశ కార్యక్రమం నిర్వహించామని, ఇంకా ఇల్లు లేని వారిని పిఎంఎవై 2.0ద్వారా గుర్తించి 2,472 గృహాలు మంజూరు ఉత్తర్వులు అందజేస్తున్నామన్నారు. గ్రామీణ ప్రాంతాలలో హౌసింగ్ శాఖ ద్వారా ఇల్లు లేని అర్హులను గుర్తించి దరఖాస్తులు చేయించే కార్యక్రమం చేస్తామన్నారు. ఇళ్ల మంజూరు కొరకు గ్రామ సచివాలయంలోని ఇంజనీరింగ్ అసిస్టెంట్ల ద్వారా నవంబర్ 30లోపు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. పిఎంఎవై ద్వారా అందే ఆర్థిక సహాయంతో సిమెంట్, స్టీల్, ఇటుక వంటివి సమకూర్చుకోగలరని, ఇంటి నిర్మాణాలకు బిసి, ఎస్సిలకు రూ.50 వేలు, ఎస్టి లకు రూ.75 వేలు అదనపు ఆర్థిక సహాయం అందిస్తున్నామన్నారు. డ్వాక్రా సంఘాల ద్వారా అదనంగా ఋణ సౌకర్యం కల్పిస్తున్నామన్నారు. చిత్తూరు ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదల సంక్షేమం గురించి తపనపడే మహోన్నత వ్యక్తి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడని, అటువంటి ముఖ్యమంత్రిని ప్రజలు ఆశీర్వదించాలని కోరారు. సూపర్ సిక్స్ ద్వారా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారన్నారు. తల్లికి వందనం, స్త్రీ శక్తి ఉచిత బస్సు ప్రయాణం, పేదలకు ఇంటి పట్టాల పంపిణీ, ఇంటి నిర్మాణాలకు ఆర్థిక సహాయం చేస్తున్నారన్నారు.





# నేటి నుంచి నృత్య వాహిని నృత్య మహోత్సవం

**వివిధ రాష్ట్రాల నుంచి 87 మంది కళాకారులు హాజరు : విసి ఉమ**



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** పద్మావతి మహిళా వర్సిటీ ఆధ్వర్యంలో గురువారం నుంచి మూడు రోజులు "నృత్య వాహిని" అంతర్జాతీయ సాంస్కృతిక మార్పిడి నృత్య మహోత్సవం నిర్వహిస్తున్నట్లు విసి ఉమ తెలిపారు. మహిళా వర్సిటీ వీసీ ఛాంబర్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆమె ఇంటర్నేషనల్ కల్చరల్ ఎక్స్ఛేంజి డాన్స్ ఫెస్టివల్ వివరాలను వెల్లడించారు. ఈ కార్యక్రమానికి థాయ్‌లాండ్, శ్రీలంక, మహారాష్ట్ర నుంచి 87 మంది కళాకారులు ఈ అంతర్జాతీయ నృత్యోత్సవంలో పాల్గొంటారని తెలిపారు. 13వ తేదీ వర్సిటీలోని ఇందిరా ప్రియదర్శిని ఆడిటోరియంలో ఈ కార్యక్రమం ప్రారంభమవుతుందన్నారు. కలెక్టర్ ఎస్.వెంకటేశ్వర్, ముఖ్యఅతిథిగా హాజరుకాగా, మైసూరు విశ్వవిద్యాలయంకు చెందిన ప్రొ.హెచ్.కె.శీల శ్రీధర్‌కి నోట్ స్పీకర్‌గా హాజరుకానున్నారు. మొదటిరోజు 13వ తేదీ శ్రీలంకకు చెందిన కాండియన్ డాన్స్ వర్క్‌షాప్‌తో ప్రారంభమవుతుందని, ఈ సెషన్‌ను డా.డబ్ల్యు.ఎం.హెచ్.జి.యూ. ఇందికా టిక్రి బండారవీరకూన్ ఆయన బృందం నిర్వహిస్తారు. అనంతరం మహారాష్ట్ర నాసిక్‌కు చెందిన మి.అక్షయ్ సహానే అనంత నృత్యం బృందం కథక్ నృత్యంపై వర్క్‌షాప్ ఉపన్యాస ప్రదర్శన నిర్వహిస్తారు. రెండవ రోజు 14 తేది థాయ్‌లాండ్‌కి చెందిన ఖోన్‌డాన్స్, డా.విపడా పెచ్చాట్ ఆమె బృందం ప్రదర్శిస్తారు. మధ్యాహ్నం గర్బా నృత్యం (గుజరాత్ ప్రజానృత్యం)పై వర్క్‌షాప్ ఉంటుందన్నారు. దీన్ని మహారాష్ట్ర లోని లే అండ్ నృత్యాంగణ స్కూల్ ఆఫ్ పెర్ఫార్మింగ్ ఆర్ట్స్‌కి చెందిన మి.శుభమ్ బిర్కుదే బృందం నిర్వహిస్తారు. చివరగా "ఇంటర్‌కల్చరల్ డాన్స్ డైలాగ్" అనే ప్యానెల్ చర్చ జరుగుతుందని తెలిపారు. మూడవ రోజు 15 తేది ఏపీకి చెందిన భారతనాట్యంపై వర్క్‌షాప్‌ను పద్మావతి మహిళా వర్సిటీకి చెందిన డా.ఉ.హిమబిందు ఆమె బృందం నిర్వహిస్తారు. వీటికి సంబంధించి 13, 14 సాయంత్రాల్లో సంయుక్త రిహార్సల్స్, లైటింగ్ సౌండ్ సిస్టమ్ రిహార్సల్స్ ఉంటాయని తెలిపారు. ఈ మూడు రోజుల సాంస్కృతిక నృత్య మహోత్సవం చివరగా వాలెడిక్టరీ సెషన్ అన్ని బృందాల సంయుక్త ప్రదర్శనతో ముగుస్తుందన్నారు. "నృత్య వాహిని" ప్రపంచ నృత్య సంప్రదాయాల వైవిధ్యాన్ని ఐక్యతను ప్రతిబింబించే విశిష్ట వేదికగా నిలుస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ప్రొ. ఎన్.రజని, కన్వీనర్ ప్రొ.సి.వాణీ, కన్వీనర్ ప్రొ.పి.విజయలక్ష్మి, ఆర్గనైజింగ్ సెక్రటరీ డా. హిమబిందు పాల్గొన్నారు.

# 15న ఎస్వీయూలో జాబ్‌మేళా

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఎస్వీయూ ఎంప్లాయిమెంట్ కార్యాలయంలో ఈనెల 15వ తేదీన జాబ్ మేళా నిర్వహించనున్నట్లు కార్యాలయ అధికారి టి.శ్రీనివాసులు ఒక ప్రకటనలో తెలిపారు. పది, ఇంటర్, ఏదేని డిగ్రీ, ఎంబీఏ కోర్సులల్లో ఉత్తీర్ణులైన అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మరిన్ని వివరాలకు ఎస్వీయూలోని ఎంప్లాయిమెంట్ కార్యాలయాన్ని సంప్రదించాలని సూచించారు.

# గ్రేటర్ తిరుపతిలో విలీనంపై విముఖత

**తిరుపతి రూరల్, మేజర్‌న్యూస్:** తిరుపతిరూరల్ మండలం తుమ్మలగుంట, సి.మల్లవరం పంచాయతీలను గ్రేటర్ తిరుపతిలోకి కలపడానికి స్థానిక ప్రజాప్రతినిధులు విముఖత చూపారు. బుధవారం జిల్లా కలెక్టర్ షోకేజ్ నోటీసు ప్రకారం ఈ పంచాయతీలలో ప్రజా ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ దేశానికి గ్రామాలే పట్టు కొమ్మలని, అలాంటి గ్రామాలు పట్టిష్టంగా ఉండాలని, ఐతే పంచాయతీలో స్థానిక ప్రజా ప్రతినిధులు, ప్రజలు గ్రేటర్ తిరుపతిలోకి కలపడానికి మేము విముఖత చూపుతున్నామన్నారు. అదే విధంగా పంచాయతీలో ఉన్న మధ్యతరగతి కుటుంబాలు సంవత్సరంలో రెండు పర్యాయాలు పన్నుల భారీగా చెల్లించాల్సి వస్తుందని, పనుల కొరకు కార్యాలయానికి పదేపదే తిరగాల్సి వస్తుందని వాపోయారు. ఈ కార్యక్రమంలో తుమ్మలగుంట సర్పంచ్ సుబ్బరామిరెడ్డి, ఉప సర్పంచ్ గోపాల్ రెడ్డి, వార్డు మెంబర్లు చెంచు రామయ్య, శివ, విజయ్‌కుమార్, సుచరిత, అదేవిధంగా సి.మల్లవరం సర్పంచ్ భారతి, ఉప సర్పంచ్ సహానా బేగం, వార్డు మెంబర్లు మహమ్మద్ రఫీ, సుందర్ రాంరెడ్డి, సుబ్రహ్మణ్యం రెడ్డి, ప్రశాంతి, చంద్రమ్మ, రాధా, మంజుల పాల్గొన్నారు.





# పేదవాడి సొంతింటి కల నెరవేర్చడమే టీడీపీ లక్ష్యం : కృష్ణమ నాయుడు, శ్రీధర్‌నాయుడు

**గంగాధర నెల్లూరు, మేజర్‌న్యూస్:** పేదవాడి సొంతింటి కల నెరవేర్చడమే లక్ష్యంగా టిడిపి ప్రభుత్వం పనిచేస్తుందని మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణమ నాయుడు జిల్లా యాదవ సాధికారిక సమితి అధ్యక్షులు శ్రీధర్ యాదవ్ అన్నారు కూటమి ప్రభుత్వం ఏర్పడి మూడు లక్షల ఇండ్లు పూర్తయిన సందర్భంగా బుధవారం వారత్తూర్ పంచాయతీ బోడపూర్ గ్రామంలో లబ్ధిదారుల చేత గృహప్రవేశాలు చేయించి తాళాలు అప్పగించారు. వారు మాట్లాడుతూ పేదవాడు గురించి ఆలోచించే ఏకైక నాయకుడు మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. కూటమి ప్రభుత్వంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో పరుగులు పెడుతుందన్నారు. సూపర్ సిక్స్ పథకాలు అమలు చేసిన ఘనత మన ముఖ్యమంత్రిదన్నారు. అదేవిధంగా ఆయన నాయకత్వంలో యువతకు మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మోహన్‌నాయుడు, దేవ సుందరం నరసింహానాయుడు, హరీష్ యాదవ్, జ్యోతి యాదవ్, రఘు నాయుడు, జీవరత్నం, శాంత కుమార్, రాఘవేంద్ర, అధికారులు శ్రీధర్ రాజు చంద్రశేఖర్ గీత నరేష్ బాబు పాల్గొన్నారు.



# పేదలకు సొంతింటి పండగ

**ఒక్కే రోజు 3 లక్షల మంది సామూహిక గృహప్రవేశాలు**

**ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్**

**కుప్పం, మేజర్‌న్యూస్:** పేదల సొంతింటి కల నెరవేరింది. రాష్ట్రంలో



సొంత ఇల్లు లేని పేదలకు ఇళ్లు నిర్మించి ఇస్తామని ఎన్నికల్లో ఇచ్చిన హామీని కూటమి ప్రభుత్వం నెరవేరుస్తోంది.అధికారంలోకి వచ్చిన 17 నెలల వ్యవధిలోనే రాష్ట్రవ్యాప్తంగా 3లక్షల ఇళ్ల నిర్మాణాలను పూర్తిచేసి లబ్ధిదారులకు అప్పగిస్తోందని ఎమ్మెల్సీ కంచర్లశ్రీకాంత్ అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా వర్చువల్‌గా రాష్ట్రంలో 3 లక్షల గృహప్రవేశంను నిర్వహించారు. ఇందులో భాగంగా కుప్పం నియోజకవర్గం రామకుప్పం మండలం, కెంచనబల్ల గ్రామంలో బుధవారం సామూహిక గృహప్రవేశాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి కుప్పం నియోజకవర్గ సమన్వయ కమిటీ చైర్మన్, ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, ఏపీఎస్ఆర్టీసీ వైస్‌చైర్మన్ పి.ఎస్.మునిరత్నం, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ జిఎం.రాజులు అతిథులుగా హాజరయ్యారు. వారు మాట్లాడుతూ 17నెలల కాలంలో రాష్ట్ర వ్యాప్తంగా 3,00,192 ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసి లబ్ధిదారులకు ఎన్డీఏ ప్రభుత్వం అందజేయడం గొప్ప విషయమన్నారు. ఈ కార్యక్రమంలో రామకుప్పం మండల పార్టీ అధ్యక్షులు వెంకటరమణ, మండల పార్టీ మాజీ అధ్యక్షులు ఆనంద్ రెడ్డి, రామకుప్పం మండల ఎంపీపీ సులోచన గుర్రప్ప, క్లస్టర్‌ఇంఛార్జీలు యూనిట్ ఇంఛార్జీలు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## రాజరిక నవాబ్ సంస్థానాలను భారత దేశంలో విలీనం చేసిన ఘనత సర్దార్ వల్లభాయ్ పటేల్‌కు దక్కుతుంది

### చిత్తూరు ఎంపి దగ్గుమళ్ళ ప్రసాద్ రావు

**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** స్వాతంత్ర్యానంతరం రాజరిక, నవాబ్ సంస్థానాలను భారత దేశంలో విలీనం చేయడానికి విశేష కృషి చేసిన ఘనత సర్దార్ వల్లభాయ్ పటేల్‌కు దక్కుతుందని చిత్తూరు ఎంపి దగ్గుమళ్ళ ప్రసాద్ రావు పేర్కొన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని గాంధీ విగ్రహకూడలి నందు



నిర్వహించిన సర్దార్ వల్లబాయ్ పటేల్ 150 జయంతి జిల్లా స్థాయి కార్యక్రమాలలో భాగంగా రాష్ట్రీయ ఏక్తా దివస్ ర్యాలీని చిత్తూరు ఎంపి దగ్గుమళ్ళ ప్రసాద్ రావు జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, చిత్తూరు ఎంఎల్ఏ గురజాల జగన్ మోహన్, చూడా ఛైర్మన్ కటారి హేమలత, తదితరులు పాల్గొన్నారు. ఎంపి మాట్లాడుతూ సర్దార్ వల్లబాయ్ పటేల్ గొప్ప స్వాతంత్ర సమర యోధుడని, స్వాతంత్ర్యం అనంతరం రక్తం చిందించకుండా చర్చల ద్వారా కాశ్మీర్, హైదరాబాద్‌లలో కొనసాగిన రాచరిక సంస్థానాలను భారత దేశంలో విలీనం చేయడానికి విశేష కృషి చేశారన్నారు. భారత దేశ తొలి హోమ్ మంత్రిగా పని చేశారని, చరిత్రకారులు తక్కువ శాతం పాఠ్య పుస్తకాలలో రాయడం ద్వారా విద్యార్థులకు సర్దార్ వల్లబాయ్ పటేల్ గొప్పతనం అంతగా ప్రాచుర్యంలోకి రాలేదన్నారు. భారత ప్రధాని నరేంద్ర మోడి గుజరాత్‌లోని వడోదరాలో సర్దార్ వల్లబాయ్ పటేల్ ఐక్యత విగ్రహ (స్టాచ్యూ ఆఫ్ యూనిటీ) ఏర్పాటు చేశారన్నారు. ఎన్‌డిఏ కూటమి ఆధ్వర్యంలో సర్దార్ వల్లబాయ్ పటేల్ 150 జయంతి సందర్భంగా రాష్ట్రీయ ఏక్తా దివస్ ర్యాలీ చేయడం ద్వారా సర్దార్ వల్లబాయ్ పటేల్ గొప్పతనాన్ని ప్రజలకు తెలియపరచే కార్యక్రమం చేపట్టారన్నారు.

## ఘనంగా నారాయణ ప్రీమియర్ లీగ్ ప్రారంభం

**విద్యార్థులు అన్ని రంగాలలో రాణించాలి : ప్రెసిడెంట్ పునీత్ కొత్తప**
**క్రీడాకారులకు ప్రభుత్వం ప్రోత్సాహం : శాప్ ఛైర్మన్ రవి నాయుడు**
**క్రీడలతో మానసిక దృఢత్వం : జిల్లా ఎస్పీ ఎల్ సుబ్బరాయుడు**




**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** శ్రీనివాస మంగాపురంలోని నారాయణ నారాయణ పాఠశాల ప్రాంగణంలో జిల్లాస్థాయి అంతర్ కళాశాలల ప్రీమియర్ లీగ్-2025 బుధవారం ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నారాయణ విద్యాసంస్థల ప్రెసిడెంట్ పునీత్ కొత్తప, విశిష్ట అతిథిగా శాప్ ఛైర్మన్ రవి నాయుడు, ప్రత్యేక అతిథిగా జిల్లా ఎస్పీ ఎల్.సుబ్బరాయుడు పాల్గొని నారాయణ అంతర్ కళాశాల జిల్లా స్థాయి క్రీడా పోటీలను ప్రారంభించారు. పునీత్ కొత్తప మాట్లాడుతూ తమ విద్యాసంస్థలలో విద్యార్థులు అత్యుత్తమ ర్యాంకులతో పాటు అన్ని రంగాలలో ఉత్తమ ప్రతిభ సాధించేందుకు మానసిక ఉల్లాసానికి క్రీడలను ఒక పాఠ్యాంశంగా చేర్చినట్లు తెలిపారు. శాప్ ఛైర్మన్ రవి నాయుడు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం క్రీడాకారులకు అన్ని విధాలుగా సౌకర్యాలు కల్పిస్తూ వారిని ప్రోత్సహిస్తుందని తెలియజేశారు. జిల్లా ఎస్పీ ఎల్ సుబ్బారాయుడు మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి



కాకుండా విద్యార్థులకు గెలుపోటములను సమాన స్థాయిలో స్వీకరించే మానసిక ధృఢత్వం కలగచేస్తాయని తెలిపారు. నారాయణ విద్యాసంస్థలు ఐఐటి, నీట్, ర్యాంకులు సాధన కొరకు శిక్షణతో పాటు క్రీడలలో కూడా ప్రోత్సహించడం అభినందనీయమన్నారు. ఒలింపిక్ హాకీ క్రీడాకారిణి, శాప్ డైరెక్టర్ రజని మాట్లాడుతూ తాను ఒక మారుమూల ప్రాంతం నుంచి ఒలంపిక్స్ స్థాయికి వెళ్లడానికి ఎంతో కృషి చేశానని, అంతర్జాతీయ స్థాయిలో పేరు ప్రఖ్యాతలు సంపాదించేందుకు కేవలం క్రీడలతో సాధ్యమవుతుందని తెలిపారు. నారాయణ వంటి కార్పొరేట్ విద్యాసంస్థలు క్రీడలకు ప్రోత్సాహమిస్తే దేశం క్రీడలలో అత్యుత్తమ స్థాయికి తీసుకెళ్లేందుకు కృషి చేయాలని కోరారు. నారాయణ విద్యాసంస్థల డిజిఎం కొండలరావు మాట్లాడుతూ నారాయణ అంతర్ కళాశాలల ప్రీమియర్ లీగ్‌లో జిల్లా వ్యాప్తంగా 17కళాశాలల్లోని పదివేల మంది విద్యార్థులు ఎంతో ఉత్సాహంతో పాల్గొంటున్నారని, విద్యార్థి దశలో క్రీడల ఆవశ్యకతను వివరించారు. అనంతరం వీరు విద్యార్థులతో కలిసి పలు క్రీడా పోటీలలో పాల్గొని క్రీడాకాలను ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో నారాయణ విద్యాసంస్థల రాష్ట్ర సమన్వయకర్త బ్రహ్మాజీ, కోర్ డీన్ శ్రీనివాస రావు, డీన్స్ వేణుగోపాల్, చక్రవర్తి, సురేష్, ప్రిన్సిపల్స్ , ఏజీఎంలు, అధ్యాపకులు, విద్యార్థులు దాదాపు ఐదు వేల మందికి పాల్గొన్నారు.

## స్వచ్ఛ ఆంధ్ర, స్వచ్ఛ కుప్పంగా తీర్చిదిద్దడమే లక్ష్యం : మున్సిపల్ కమిషనర్



**కుప్పం, మేజర్‌న్యూస్:** స్వచ్ఛత విషయంలో అందరూ బాధ్యత వహిస్తే స్వచ్ఛ ఆంధ్ర, స్వచ్ఛ కుప్పంగా తీర్చిదిద్దవచ్చు అని మున్సిపల్ కమిషనరు వి.శ్రీనివాసరావు అన్నారు. స్వచ్ఛ ఆంధ్ర కార్పోరేషన్ వారి ఆదేశాల మేరకు ఆల్ ఇండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ లోకల్ సెల్ఫ్ గవర్నమెంట్ రిసోర్స్ పర్సన్స్ డాక్టర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో సచివాలయ, మెప్మా సిబ్బందికి రెండు రోజుల శిక్షణ కార్యక్రమాలు నిర్వహించారు. నవంబర్ 11,12 మంగళవారం, బుధవారం రెండు రోజుల పాటు కుప్పం పురపాలక సంఘం కౌన్సిల్ హాల్ నందు సచివాలయ సిబ్బందికి రెండు రోజులు మెప్మా రిసోర్స్ పర్సన్‌లకు శిక్షణ ఇవ్వడం జరిగిందని కమిషన్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ ఛైర్మెన్ వి.సెల్వరాజ్, కౌన్సిలర్లు సోమశేఖర్, సురేష్ కుమార్‌లు పాల్గొనడం జరిగినది.ఈ శిక్షణ కార్యక్రమంలో కమిషనర్ వి.శ్రీనివాసరావు మాట్లాడుతూ ఘన వ్యర్థాల నిర్వహణ పురపాలక సంఘం నందు ఎంతో కీలకమైనదని,వీటి గురించి క్షుణ్ణంగా తెలుసుకుని ఆచరిస్తే చెత్త నుండి సంపద పొందవచ్చునని, స్వచ్ఛ ఆంధ్ర, స్వచ్ఛ కుప్పంగా తీర్చిదిద్దాలంటే, అందరూ చెత్తను వేరు చేసి మున్సిపల్ సిబ్బందికి అందించాలని స్వచ్ఛత విషయంలో అందరూ బాధ్యత వహిస్తే స్వచ్ఛ ఆంధ్ర, స్వచ్ఛ కుప్పంగా తీర్చిదిద్దవచ్చు అని అన్నారు. ఈ శిక్షణ కార్యక్రమం సందర్భంగా వార్డ్ లెవెల్ ఆఫీసర్స్ కు ఘన వ్యర్థాల నిర్వహణ తడి పొడి హానికర ప్లాస్టిక్ వేస్ట్ మరియు ఈ వేస్ట్ నిర్వహణ గురించి విరివిగా అవగాహన కల్పించి, వార్డులో ఏ విధంగా నిర్వహించాలి అని శిక్షణ ఇచ్చారు. యం.యస్.డబ్ల్యు బల్క్ వేస్ట్ జనరేటర్స్ వేస్ట్ ప్రాసెసింగ్ టెక్నాలజీ, యం.యస్.డబ్ల్యు రూల్స్ 2016 తదితర విషయాల పైన శిక్షణ ఇవ్వడం జరిగింది. బుధవారం నుండి పురపాలక సంఘ కార్యాలయాన్ని ప్లాస్టిక్ రహిత కార్యాలయంగా కమీషనర్ ప్రకటిస్తూ సచివాలయ, ఆఫీస్ సిబ్బంది అందరికీ స్టీల్ వాటర్ బాటిల్స్ అందజేయడం జరిగింది. అందరూ కూడా స్టీల్ వాటర్ బాటిల్స్ ను వాడాలని ఆయన సూచించారు.

## ఏపీఐఐసీ జోనల్ కార్యాలయంను సందర్శించిన డైరెక్టర్ ప్రేమ్‌కుమార్

**కుప్పం, మేజర్‌న్యూస్:** చిత్తూరు పట్టణంలోని ఏపీఐఐసి జోనల్ కార్యాలయాన్ని ఏపీఐఐసీ డైరెక్టర్ ప్రేమ్ కుమార్ బుధవారం సందర్శించారు. జిల్లా ఇండస్ట్రీస్ జనరల్ మేనేజర్ సూరిబాబు ఆయనకు పుష్పగుచ్చం అందించి కార్యాలయంలోకి ఆహ్వానించారు. అధికారులతో ప్రేమ్‌కుమార్ మాట్లాడుతూ జోనల్ పరిధిలో ఏపీఐఐసీకి సంబంధించి చేపట్టవలసిన డెవలప్, పెండింగ్ అంశాలు మొదలైన వివరాలు గురించి తెలుసుకుంటూ సమగ్ర నివేదిక తయారు చేయాలంటూ అధికారులకు సూచించారు. ఇప్పటివరకు పరిశ్రమలు ఏర్పాటు కోసం వచ్చిన దరఖాస్తులు వాటి ప్రోగ్రెస్ గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. పెండింగ్‌లో ఉంటే.. పెండింగ్‌కు గల కారణాలను అధికారుల నుంచి వివరణ తెలుసుకున్నారు. కచ్చితంగా అర్హతఉంటే వెంటనే అనుమతులు ఇచ్చి వారికి కావలసిన భూములను కేటాయించేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. పెండింగ్లో ఉన్న సమస్యలను తనకు నివేదిక ఇస్తే సీఎంతో మాట్లాడి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. పరిశ్రమలు కేటాయింపులో ఎక్కడ అవకతవకలు జరగరాదని జరిగితే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏపీఐఐసీ డిప్యూటీ జోనల్ మేనేజర్ భార్గవి, అధికారులు ఉన్నారు.





## స్వశక్త భారత్ ఆత్మనిర్భర్ భారత్ సదస్సు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** అంబేద్కర్ గ్లోబల్ లా కళాశాలలో స్వశక్త భారత్-ఆత్మనిర్భర్ భారత్ అనే శీర్షికతో బుధవారం ఓ సదస్సును



బుధవారం ఘనంగా నిర్వహించారు. ఇందులో దేశంలో ఎదుర్కొంటున్న తాజా దిగుమతి-ఎగుమతి పరిమితులు, వాటి ప్రభావాల నేపథ్యంలో స్వయం సమృద్ధి స్వయం ఆధారిత భారతదేశం వైపు పయనాన్ని ప్రోత్సహించే దిశగా సాగింది. ఈ సదస్సుకు ఏపీ బీజేపీ చీఫ్ పి.వి.ఎన్. మాధవ్, కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. పి.వి.ఎన్.మాధవ్ మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో అమలవుతున్న వివిధ సంస్కరణలు భారతదేశాన్ని ప్రపంచ శక్తిగా ఎదగడానికి మార్గం చూపుతున్నాయిన్నారు. స్వదేశీ, స్థిరమైన, నమ్మదగిన పద్ధతుల వినియోగం ద్వారానే ఈ లక్ష్యం సాధ్యమవుతుందని, స్థానిక ఉత్పత్తులను మన దైనందిన జీవితంలో భాగం చేయడం భారతదేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా నిలబెట్టే నిశ్చిత మార్గమని చెప్పారు. కేంద్రమంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మ ఇటీవలి కాలంలో అమలులోకి వచ్చిన చట్టపరమైన సంస్కరణల ప్రాముఖ్యతపై విస్తృతంగా ప్రసంగించారు. ప్రభుత్వం పాత కాలపరిమితమైన చట్టాలను రద్దు చేసి, భారతీయ న్యాయ శాస్త్రం (భారతీయ న్యాయ శాస్త్రం) ఆధారంగా కొత్త చట్టాలను ప్రవేశపెట్టడం దేశ న్యాయ వ్యవస్థను స్వదేశీ స్ఫూర్తితో మలచే దిశగా కీలక అడుగులన్నారు. ఈ కార్యక్రమం బిజెపి జిల్లా పార్టీ అధ్యక్షులు సామంచి శ్రీనివాస్, రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా ఆనంద్, అశోక్ రాజు, ఆత్మనిర్భర్ భారత్ అభియాన్ కన్వీనర్లు విష్ణువర్ధన్ రెడ్డి, టిటిడి బోర్డు సభ్యులు భానుప్రకాశ్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగోతు రమేశ్ నాయుడు, మాజీ ఎంపీ వరప్రసాద్, జిల్లా ప్రధాన కార్యదర్శి డా.నరేశ్ బాబు, డా.సుచరిత, అనుష రామకృష్ణ పాల్గొన్నారు. సదస్సు విజయవంతానికి కృషిచేసిన కళాశాల ఛైర్మన్ డాక్టర్ తిప్పారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.




## కుప్పం జనం బాబుకు నీరాజనం

**- కుప్పంలో పరవళ్లు తొక్కుతున్న కృష్ణమ్మ**

**కుప్పం, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కృషితో కుప్పంలో పరవళ్లు తొక్కుతున్న కృష్ణమ్మ జలాలు. కుప్పం పట్టణానికి దాహార్తి తీరుస్తున్న డీకే పల్లి చెరువు నిండి మొరవ ప్రవహించేందుకు సిద్ధమవుతోంది. బుధవారం తెల్లవారు జామున దలవాయి కొత్తపల్లి చెరువులో పరవళ్లు తొక్కుతున్న కృష్ణమ్మ జలాలును ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ జలాలను కుప్పానికి తీసు కొచ్చేందుకు సీఎం చంద్రబాబునాయుడు పడిన కష్టాన్ని గుర్తు చేసుకో వడం జరిగింది. కరువు ప్రాంతాన్ని కృష్ణమ్మ జలాలతో నింపిన చంద్రన్నకు కుప్పం ప్రజలు నీరాజనం పలుకుతున్నారు. 40 ఏళ్ల సుదీర్ఘకాలం చంద్రబాబుకికి అండగా ఉంటూ.. కుప్పం చంద్రన్నకు అడ్డగా మారింది. రాష్ట్రంతో పాటు కుప్పం అభివృద్ధికి నిరంతరం కష్టపడుతున్న చంద్రన్న నాయకత్వంలో పనిచేయడం నా అదృష్టంగా భావిస్తున్నాను ఆయన చెప్పుకొచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు, తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## మెడికల్ కళాశాల ప్రైవేటుపరంకు వ్యతిరేకిస్తూ నిరసన



**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్:** రాష్ట్ర వైఎస్ఆర్పీపి అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి పిలుపుమేరకు ఈరోజు ఎమ్మెల్యే డాక్టర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో మెడికల్ కాలేజీలను ప్రైవేటుపరం చేయడానికి వ్యతిరేకిస్తూ వైఎస్ఆర్పిపి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన, వినతి పత్రం సమర్పణ కార్యక్రమంలో పాల్గొన్న ఎస్సీ ఎస్టీ సంఘాలు, ప్రజా సంఘాలు సంపూర్ణ మద్దతు తెలపడం జరిగింది. దళిత నాయకులు మల్లారపు మధు, వెంకటస్వామి, చిన్న రాయుడు, బ్యాంకు రెడ్డప్ప గిరిజన నాయకులు డాక్టర్ బాణావత్ మునీంద్ర నాయక్, రాజు నాయక్, రాజు నాయక్, ప్రభాకర్ నాయక్, శ్రీనివాస్ నాయక్, దాబా శీనా నాయక్, శ్రీరాముల నాయక్, మనోజ్ కుమార్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణపై నిరసనగా ర్యాలీ



**వెంకటగిరి, మేజర్‌న్యూస్:** నేదురుమల్లి నివాసం నుండి తాసిల్దార్ కార్యాలయం వరకు భారీగా ర్యాలీ చేపట్టి వెంకటగిరి నియోజకవర్గ అబ్జర్వర్ కోడూరు కల్పలత,ఎస్ ఇ సి సభ్యుడు తాత్కార్ల మధు రెడ్డి, విద్యార్థులు వైఎస్ఆర్పిపి శ్రేణులతో కలిసి రెవెన్యూ అధికారులకు వినతి పత్రం అందజేసిన నేదురు మల్లి రామ్ కుమార్ రెడ్డి. ఈ సందర్భంగా నేదురుమల్లి మాట్లాడుతూ వైయస్సార్సీపి ప్రభుత్వం హయాంలో వైయస్ జగన్మోహన్ రెడ్డి విద్య వైద్యానికి అత్యంత ప్రాధాన్యమిచ్చి దేశంలో ఏ రాష్ట్రంలో జరిగిన విధంగా ఒకేసారి 17 మెడికల్ కాలేజీలకు ఏర్పా టు చేశారన్నారు. ఆ కళాశాలలను పూర్తి చేసేందుకు కూటమి ప్రభుత్వం 5000 కోట్లు ఖర్చు చేయలేమంటూ పిపిపి విధానంలో సీఎం చంద్రబాబు తన వారికి మెడికల్ కళాశాలలను కట్ట బెట్టేందుకు రంగం సిద్ధం చేశారని విమర్శించారు. నియోజకవర్గ వైఎస్ఆర్పిపి అబ్జర్వర్ కోడూ రు కల్ప లత, విద్యార్థి విభాగం నాయకులు మాట్లాడుతూ పేద ప్రజలకు వైద్యం, పేద విద్యార్థు లకు వైద్య విద్యను దూరం చేస్తున్న మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను అన్ని వర్గాల ప్రజలు వ్యతిరేకిస్తున్నారని, ప్రభుత్వం ఆ ప్రక్రియను నిలుపుదల చేయాలని డిమాండ్ చేశారు.

## ఉనికి కోసమే వైసిపి కపట ప్రేమ ఉద్యమం



**సత్యవేడు, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో ఉనికి కోల్పోతున్న వైసీపీ ఉద్యమాల పేరిట నాటకాలు ఆడుతోందని టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి చిట్టేటి పృథ్వి రాజ్ పేర్కొన్నారు. బుధవారం విలేకరుల సమావేశంలో నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులను, యువతను రెచ్చగొట్టడానికే వైసిపి ర్యాలీలు చేస్తుందన్నారు. వైఎస్ఆర్పిపి విద్యార్థి, యువజన సంఘాల ఆధ్వ ర్యంలో కూటమి ప్రభుత్వం వైద్య కళాశాలల ప్రయివేటీకరణ చేస్తుందంటూ అసత్య ప్రచారాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలనే ప్రయత్నం చేస్తు దన్నారు. పిపిపి విధానం వల్ల పేద, బడుగు, బలహీన వర్గాల విద్యార్థులకు ఎటువంటి నష్టం జరగదని పేర్కొన్నారు. కళా శాలల్లో కన్వీనర్ కోటా కింద 50 శాతం విద్యార్థులకు సీట్లు వస్తాయని తెలియజేశారు. పేద లకు ఎటువంటి ఒపి రుసుం లేకుండా వైద్య పరీక్షలు చేస్తారని చెప్పారు. విద్యార్థులను, యువ తను రెచ్చగొట్టి రాజకీయం చేయాలని వైసిపి చూస్తు డటం చాలా సిగ్గుచేటన్నారు. ఆనాడు లేని కపట ప్రేమ విద్యార్థుల పైన ఇప్పుడు వైసీపీ నాయకులకు గుర్తుకొచ్చింది అని వాపో యారు. విద్యార్థులు, యువతే వైసిపికి తగిన బుద్ధి చెప్తారన్నారు.

## సదరం ధ్రువీకరణ పత్రాలకు స్లాట్ బుకింగ్



**బంగారుపాలెం, మేజర్‌న్యూస్:** మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఆధ్వర్యంలో రాష్ట్రం లో విభిన్న ప్రతిభావంతులకు వైకల్య నిర్ధారణకు ఈనెల 14వ తేదీ నుండి సదరం స్లాట్ బుకింగ్ ప్రారంభించనున్నట్లు డైరెక్టర్ అఫ్ సెకండరీ హెల్త్ చక్రధర్ ఒక ప్రకటనలో తెలిపారు. నవంబర్, డిసెంబర్ 2025 రెండు నెలలకుగాను సదరం స్లాట్ బుకింగ్ నిమిత్తం తమ దగ్గరలోని గ్రామ/వార్డ్ సచివాలయంలో అర్హత కలిగిన దివ్యాంగులు, విభిన్న ప్రతిభా వంతులకు వైకల్యం కలిగిన వారు సదరం స్లాట్లు బుక్ చేసుకోవచ్చన్నారు. రాష్ట్రం లోని జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రులలో మంగళవారం శారీరక, మానసిక, బధిరులు ,దృష్టి వైకల్యం ఉన్నవారికి ఏరియా హాస్పిటల్ లో శారీరక, దృష్టి వైకల్యం కలిగిన వారికి, సి.హెచ్.సి లో సోమవారం శారీరక వైకల్యం ఉన్నవారికి సదరం ధ్రువీకరణ పత్రాలు జారీ చేసేందుకు స్లాట్ బుకింగ్ చేసుకోవచ్చని సెకండరీ హెల్త్ డైరెక్టర్ తెలిపారు.

# స్వర్ణముఖి నదీ పరివాహక ప్రాంత ఉమ్మడి సర్వేపై తుడా చైర్మన్ సమీక్ష

**- ఆపరేషన్ స్వర్ణంలో భాగంగా స్వర్ణముఖి నదిని సమగ్ర ప్రక్షాళన చేపట్టిన విషయం తెలిసిందే**

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** స్వర్ణముఖి నదీ పరివాహక ప్రాంత ఉమ్మడి సర్వే పై అవగాహన కార్యక్రమం బుధవారం నాడు తుడా కార్యాలయంలో సమీక్ష నిర్వహించాడు తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి అందులో భాగంగా స్వర్ణముఖి నదీ పరివాహక ప్రాంతంలో సమగ్ర



సర్వే నిర్వహించాలని తుడా, రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులతో తుడా కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. తిరుపతి రూరల్ మండలంలోని చిగురువాడ, వేదాంతపురం, తిరుచానూరు స్వర్ణముఖి పరివాహక ప్రాంతంలో సర్వే నిర్వహించి, ఆక్రమణలను గుర్తించాలని తెలిపారు. రెవెన్యూ, తుడా, ఇరిగేషన్ అధికారులతో సమన్వయం చేసుకుని సర్వే పారదర్శకం గా నిర్వహించాలని తెలిపారు. నిర్దేశిత సమయంలో స్వర్ణముఖి నది సరిహద్దులు నిర్ణయించే ప్రణాళికలను సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తిరుపతి అర్బన్ ఆర్డీవో టి రామ్మోహన్, తుడా సెక్రటరీ డా. శ్రీకాంత్ బాబు, సర్వే డిపార్ట్మెంట్ ఏడి అరుణకుమార్,తిరుపతి ఇరిగేషన్ అధికారులు వెంకటేశ్వర ప్రసాద్, శివ రెడ్డి, తుడా అధికారులు, తుడా, తిరుపతి అర్బన్, రూరల్, చంద్రగిరి, ఏర్పేడు, శ్రీకాళహస్తి మండల తహశీల్దార్లు, మండల సర్వేయర్లు, సంబంధిత శాఖాధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ లేఔట్లను పరిశీలించిన మున్సిపల్ అధికారులు

**- ప్రభుత్వ నిబంధనలు పాటించని వారిని ఉపేక్షించేది లేదు : మున్సిపల్ కమిషనర్**



**పలమనేరు మేజర్‌న్యూస్:** అక్రమ లేఔట్లను క్రమబద్ధీ కరించుకునేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జీవో విడుదల చేసింది - కీలక విషయాలు వెల్లడించిన మున్సిపల్ కమిషనర్ రమణారెడ్డి మున్సిపల్ కార్యాలయం నందు కమిషనర్ విలేఖర్లకు తెలిపిన సమాచారం మేరకు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆదేశాల మేరకు పలమనేరు పురపాలక సంఘ పరిధిలో గల నిభందనలకు విరుద్ధముగా భవన నిర్మాణాలు చేపట్టినట్లు అయితే చట్టపరమైన చర్యలు తీసుకొన డంతో పాటు నిర్మాణాలను కూల్చి వేయడం జరుగు తుందన్నారు. పలమనేరు పట్టణ పరిధిలో గద్దూరు రోడ్, బొమ్మిదొడ్డి తదితర ప్రాంతాలలో జరుగుచున్న అనధికార కట్టడాలు, లేఔట్లు టౌన్ ప్లానింగ్ సిబ్బందితో గుర్తించి వాటిని తొలగింపు చర్యలు నేడు చేపట్టామన్నారు. ఇటీవల కాలంలో జరుగు తున్న అనధికార కట్టడాలపై దృష్టి సారించామని చట్ట విరుద్ధమైన నిర్మాణాలు చేపట్టినట్లు అయితే తగిన చర్య లు తప్పవని హెచ్చరించారు. అనధికార లే-అవుట్ల క్రమబద్ధీకరణ పథకం ( ఎల్ఆర్ఎస్) 2020 ద్వారా కట్ ఆఫ్ డేట్ 30.06.2025 నాటికి రిజిస్టర్ అయిన అనధికార లే-అవుట్ లు ప్లాట్లును క్రమబద్ధీకరిం చుటకు ప్రభుత్వం అవకాశం కల్పించిందని, గడువు తేదీ 23.01.2026 వరకు కలదని దీనిని అందరూ సద్వినియోగపరచుకోవాలని, సదరు పథకం ద్వారా ప్రోత్సహకాలు అయిన 7 శాతం ఓపేన్ స్పేస్ చార్జీలు 10 శాతం 45 రోజుల లోపు రుసుము చెల్లించకుంటే (పెనాలిజషన్ చార్జెస్) రాయిత్ 5 శాతం 46 రోజుల నుండి 90 రోజుల లోపు పూర్తి రుసుము చెల్లించిన యెడల రాయితీ లభించును. ఈ సంవత్సరం ఆగస్టు 31 తరువాత చేపట్టినటువంటి అనుమతులు లేని భవన నిర్మాణాలను తొలగించబడునని తెలియజేసినారు. పురపాలక సంఘ పరిధిలో గల అనధికార లో-బెట్ల యజమానులు, ప్లాట్ లబ్దిదారులు అందరూ ఈ యొక్క అవకాశాన్ని వినియోగించుకోవలసినదిగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిపిఒ ఇందిరా,మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

## 19న ఫార్మసీ డిప్లొమా కోర్సుకు స్పాట్ అడ్మిషన్లు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** టీటీడీ ఆధ్వర్యంలో నడుస్తున్న శ్రీపద్మావతి మహిళా పాలిటెక్నిక్ కళాశాలలో ఫార్మసీ డిప్లొమా కోర్సు లో ప్రవేశానికి నవంబర్ 19వ తేదీన స్పాట్ అడ్మిషన్లు నిర్వహిం చనున్నట్లు ప్రిన్సిపల్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 14 వ తేది నుండి 18వ తేది వరకు దరఖాస్తులు స్వీకరించనున్నట్లు పేర్కొన్నారు. ఇంటర్మీడియట్లో ఎంపీసీ లేదా బైపీసీ ఉత్తీర్ణత పొందిన ఆసక్తి గల మహిళా విద్యార్థినులు విద్యార్హత సర్టిఫికెట్ల ఒరిజినల్ తో సహా 3 సెట్ల జిరాక్స్ కాపీలతో నేరుగా 19వ తేదీన హాజరుకావాల్సి ఉంటుందని తెలియజేశారు. ఉదయం 10 నుండి సాయంత్రం 5 గంటల వరకు స్పాట్ అడ్మిషన్లు నిర్వహించి, ప్రభుత్వం నిర్ణయించిన కోర్సు ఫీజుతో విద్యార్థినులకు ఉచిత హాస్టల్ వసతి కల్పించనున్నట్లు తెలియజేశారు. మరిన్ని వివరాల కోసం 9299008151, 9247575886, 8978993810 నంబర్లను సంప్రదించాలని సూచించారు.

**ఎస్వీ పాలిటెక్నిక్ కళాశాలలో:** ఎస్వీ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో డీ ఫార్మసీ కోర్సుకు ఈనెల 19వ తేదీన స్పాట్ అడ్మిషన్లు నిర్వహించ నున్నట్లు ప్రిన్సిపల్ డాక్టర్ వై ద్వారకనాథిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తిగల పురుష, మహిళా అభ్యర్థులు ఈ నెల 13 వ తేది నుండి 18వ తేదిలో దరఖాస్తు చేసుకో వాలని, 19వ తేదీన ఉదయం 10 గంటలకు స్పాట్ అడ్మిషన్లు నిర్వహిస్తామన్నారు. స్పాట్ అడ్మిషన్లు పొం దిన విద్యార్థులు ప్రభు త్వం నిర్ణయించిన కోర్సు ఫీజు రూ .6300లు చెల్లించాల్సి ఉంటుం దన్నారు. మరిన్ని వివరాల కోసం 996676 1448, 955069007, 9908857585, నంబర్లను సంప్రదించాలని సూచించారు.

## ఆర్థిక సహాయం చేసిన జనసేన నాయకులు

**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** కోట చెరువు హరిజనవాడ. టౌన్ కమిటీ అధ్యక్షులు రాజేష్ వారి తండ్రి రామచంద్రయ్య అనారోగ్యంతో బాధపడుతున్న బాధితునికి జనసేన పార్టీ జీడీ నెల్లూరు నియోజకవర్గ ఇన్చార్జి మరియు ఏపీ మాల వెల్ఫేర్ కోఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ డాక్టర్ యుగంధర్ పొన్న వారి ఆదేశాల మేరకు గత పది రోజులుగా తిరుపతిలోని రుయా ఆసుపత్రి నందు చికిత్స పొందుతున్న..పరామర్శించి ఆరోగ్య స్థితిగతులు తెలుసుకొని..జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఐదు వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజే యడం జరిగింది.

## ప్రభుత్వ హాస్టళ్లలో వసతులు మెరుగు పరచండి



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** రాష్ట్ర వ్యాప్తంగా పేద విద్యార్థులు చదువుతున్న ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్లలో భోజనం, వసతి తదితర మౌలిక సదుపాయాలను మరింత మెరుగు పరచాలని ఏపీ స్టూడెంట్స్ జెఏసీ రాష్ట్ర అధ్యక్షుడు హేమాద్రి యాదవ్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు తిరుపతి పర్యటనకు విచ్చేసిన రాష్ట్ర ఫుడ్ కమిషన్ సభ్యులు కాంతారావును బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి హాస్టళ్లలోని సమస్యలను వివరించారు. తిరుపతి నగరంలో ఎంతో మంది బడుగు బలహీన వర్గాలకు చెందిన విద్యార్థులు నివశించే సంక్షేమ వసతిగృహాలు పరిశుభ్రత, త్రాగునీరు, నాణ్యమైన ఆహారం వంటి విషయంలో దారుణంగా ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణం సంక్షేమ హాస్టళ్లపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జెఏసీ జిల్లా అధ్యక్షుడు గార్లపాటి శ్రీధర్, ఆర్ఎస్ఏ అధ్యక్షుడు జ్యోతి ప్రకాష్, నేతలు వెంకటేష్, అజయ్ పాల్గొన్నారు.

## విద్యార్థులకు పాఠాలు బోధించిన వీసీ



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఎస్వీయూలోని ఫిజిక్స్ విభాగాన్ని వీసీగా బాధ్యతలు చేపట్టిన తొలిసారి నూతన వీసీ నర్సింగరావు బుధవారం సందర్శించారు. అనంతరం ఫిజికల్ కెమిస్ట్రీ అనే అంశంపై గంటపాటు ఎమ్మెస్సీ ఫిజిక్స్ విద్యార్థులకు పాఠాలు బోధించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులతో మాట్లాడుతూ ఫిజికల్ కెమిస్ట్రీ చదువుకున్న వారికి పారిశ్రామిక రంగంలో మంచి ఉపాధి, ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని తెలిపారు. ఇకపై పరిపాలనా పరమైన బాధ్యతల అనం తరం చిన్న అవకాశం దొరికినా విద్యార్థులకు పాఠాలు బోధించేందుకు కృషి చేస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఫిజిక్స్ విభాగాధిపతి ప్రొఫెసర్ దేవప్రసాద్రాజు, సైన్స్ కాలేజ్ ప్రిన్సిపాల్ ఆచార్య పద్మావతి, పూర్వ రిజిస్ట్రార్ ఆచార్య మహమ్మద్ హుసేన్, ఫిజిక్స్ అధ్యాపకులు, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ రక్త పరీక్షలు చేసుకొని ఆరోగ్యంగా ఉండాలి



**కుప్పం, మేజర్‌న్యూస్:** ప్రతి ఒక్కరూ రక్త పరీక్షలు చేసుకొని ఆరోగ్యంగా ఉండాలని ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ కోరారు. కుప్పం మున్సి పాలిటీ పరిధిలోని కొత్తపేటలో ప్రభుత్వ విప్,ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ బుధవారం పర్యటించారు. 13వ వార్డులో జరుగుతున్న భవ్య యూనివర్సల్ హెల్త్ సర్వీస్ రక్త పరీక్ష కేంద్రాన్ని అకస్మాత్తుగా ఆయన తనిఖీ చేశారు. అక్కడ ఉన్న వైద్యరంగ సిబ్బందికి తగిన సూచనలు సలహాలు ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. తర్వాత కొత్తపేట 15వార్డ్ లో ఉన్న గజ హోటల్‌లో అల్పాహారం తీసుకొని.. హోటల్ యజమానిని ఆప్యాయంగా పలకరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ అప్పు ముకేష్, క్లస్టర్ ఇంచార్జ్ కన్నన్, కో క్లస్టర్ తిరుమగళ్, మునిసిపల్ అధ్యక్షులు కాణిపాకం వెంకటేష్, కౌన్సిలర్లు జిమ్ దాము, సురేష్, నియోజకవర్గ మైనార్టీ అధ్యక్షులు జాకీర్ అహ్మద్,మాజీ ఎంపీపీ డాక్టర్ వెంకటేష్ ,మాజీ ఎంపిటిసి వరదరాజులు స్థానిక బూతు ఇంచార్జ్ సురేష్, మోహన్, సత్యరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## వ్యాధుల పట్ల తల్లులు అప్రమత్తంగా ఉండాలి : జిల్లా అధికారి




**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** చిన్నపిల్లలకు వచ్చే వ్యాధుల పట్ల తల్లులు అవగాహన పెంచుకొని అప్రమత్తంగా ఉండాలని జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి డాక్టర్ హనుమంతరావు సూచించారు. బుధవారం వెదురుకుప్పం మండలం పచ్చికాపలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో న్యూమోనియా వ్యాధిపట్ల అవగాహన ర్యాలీని నిర్వహించారు. కార్యక్రమానికి హాజరైన జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి హనుమంతరావు మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ఎమ్మెల్ హెచ్ పి లు, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా వర్కర్లు ప్రతి గ్రామంలో నిమోనియా వ్యాధి పట్ల అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. నవంబరు 12 నుండి 2026 ఫిబ్రవరి 28వ తేదీ వరకు అవగాహన కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో సర్వ లైన్స్ అధికారి డాక్టర్ అనిల్ కుమార్, పీహెచ్సీ వైద్యాధికారి డాక్టర్ కృష్ణ చైతన్య, సామాజిక ఆరోగ్య అధికారి మధుసూదన్, ఆరోగ్య పర్యవేదికలు ఈశ్వరమ్మ, పట్టుబాల కృష్ణారెడ్డి, ఏ ఎన్ ఎం ఎస్ లు, ఆశా వర్కర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఇంటర్ కాలేజ్ గేట్ క్రికెట్ టోర్ని ప్రారంభం



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఎస్వీయూ పరిధిలో ఇంటర్ కాలేజ్ట్ క్రికెట్ టోర్నమెంట్ బుధవారం ప్రారంభమైంది. ఈనెల 17వ తేదీ వరకు జరిగే ఈ టోర్నమెంట్లో ఎస్వీయూ పరిధిలో సుమారు 30 కళాశాలల నుంచి క్రీడాకారులు పాల్గొననున్నారు. ఎస్వీయూ ఫిజికల్ డైరెక్టర్ ప్రొఫెసర్ ఎం శివశంకర్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రారంభమైన ఈ టోర్నమెంట్ ఎస్వీయూ స్టేడియంతో పాటు ఎస్వీ వెటర్నరీ కళాశాల గ్రౌండ్లోనూ, ఎస్వీ మెడికల్ కళాశాల గ్రౌండ్లోనూ కొనసాగనున్నాయి.

## ఇన్నోవేషన్స్ ప్రొత్సహించడమే లక్ష్యం

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** నూతన ఇన్నోవేషన్స కు పెద్ద పీట వేసి ప్రొత్సహించడమే లక్ష్యమని రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ఈసీఓ విజయ్ మార్తూర్ పేర్కొన్నారు. ఎస్వీయూ సెనేట్ హాల్ వేదికగా రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ఆధ్వర్యంలో రూసా, డీఆర్డీఏ, స్టార్టప్ అండ్ ఎమ్ఎస్ఎమ్ఎ అడ్వైజరీ ఫోరమ్ సహకారంతో బుధవారం రైజింగ్ ఎమ్ఎస్ఎమ్ఎ సమ్మిట్ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసి ఎమ్ఎస్ఎమ్ఎలోని పారిశ్రామిక వేత్తలు ఇన్నోవేషన్పై దృష్టి సారిస్తే రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ అన్ని విధాల సహరించి ప్రోత్సహిస్తుందన్నారు. అనంతరం డీఆర్డీఏ పీడీ శోభన్ బాబు మాట్లాడుతూ మహిళా పారిశ్రామిక వేత్తలు ప్రభుత్వ అందిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకుని మరింత ముందుకు వెళ్లాలని సూచించారు. స్టార్టప్ అండ్ ఎమ్ఎస్ఎమ్ఎ ఫోరమ్ చైర్మన్ ఆర్ఎస్ రామిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన పీ4 పద్ధతిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం ఎస్వీయూ రూసా సీఈఓ వంశీ కృష్ణ మాట్లాడుతూ విద్యార్థులు ఇన్నోవేషన్ ఆలోచనలో ముందుకు వస్తే రూసా పూర్తి సహకారం అందించి పారిశ్రామిక వేత్తలుగా తయారు చేసేందుకు సిద్ధంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐడీబీఐ ఏజీఎం కామేష్, డీఆర్పీ ప్రసాద్, పారిశ్రామిక వేత్తలు పాల్గొన్నారు.



## పిఎంఏజివై పథకం పనులను పరిశీలన



**ఎస్ఆర్ పురం మేజర్‌న్యూస్:** ఎస్ఆర్‌పురంలో పి ఎం ఏ జి వై పథకం కింద మంజూరైన పనులను బుధవారం జెడ్పి సీఈఓ రవికుమార్ నాయుడు పరిశీలించారు ఈ సందర్భంగా తయ్యూరు వెంకటాపురం గ్రామపంచాయతీలో మంజూరైన పనులను పరిశీలించారు అలాగే ఐవీఆర్ఎస్ కింద సెలెక్ట్ కాబడిన ఎస్ఆర్ పురం యు యం పురం పంచాయతీలను పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పనులను త్వరగా పూర్తిచేయాలని తెలిపారు అదేవిధంగా పనులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వనజ ఆర్డబ్ల్యూఎస్ ఏఈ పీఆర్ ఏఈ గ్రామపంచాయతీకి సంబంధించిన సెక్రటరీలు పాల్గొనడం జరిగింది.

# మెడికల్ కాలేజీలు ప్రైవేట్‌కు వ్యతిరేకంగా వైసీపీ నిరసన




**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్:** పేద మధ్యతరగతి ప్రజలకు దక్కాల్సిన వైద్య విద్య, వైద్య సేవలను ప్రైవేటీకరణ చేస్తూ, కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా వ్యవహరిస్తున్న కూటమి ప్రభుత్వ వైఖరికి వ్యతిరేకంగా బుధవారం శ్రీకాళహస్తి పట్టణంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ జరిగింది. మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి, ఎమ్మెల్సీ సిపాయి సుబ్రమణ్యం నిస్వార్థ నాయకత్వంలో ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ కార్యకర్తలు నినాదాలు చేస్తూ ర్యాలీగా ఎస్ఆర్సీపీ నాయకులు బృందం ఆర్డీవో కార్యాలయ ఏవో ని కలిసి, పేద విద్యార్థులు, ప్రజలకు జరుగుతున్న అన్యాయాన్ని వివరిస్తూ, ఈ ప్రైవేటీకరణ చర్యలను తక్షణమే ఉపసంహరించు కోవాలని డిమాండ్ చేస్తూ మెమరాండంను సమర్పించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ 17 మెడికల్ కాలేజీలకు మీ ఇంట్లో మీ బిడ్డలు పేరు పెట్టుకోండి లేదా మీ పేర్లు పెట్టుకోండి కానీ పేద విద్యార్థులు కడుపు మాత్రం కొట్టకండి అన్నారు. దేవస్థానం మాజీ చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు మాట్లాడుతూ, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బడ్జెట్ లక్షలు కోట్లు కానీ మెడికల్ కాలేజీలు పూర్తవడానికి కావాల్సింది కేవలం 6000 కోట్లు మాత్రమే.



కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి రాష్ట్ర కార్యదర్శి ఓడూరు గిరిధర్ రెడ్డి, ఉమ్మడి చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి ఉన్నం వాసుదేవ నాయుడు, జడ్పీటీసీ సంధ్య రాణి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి షేక్ సిరాజ్ బాషా ,శ్రీకాళహస్తి మండల అధ్యక్షుడు చెవిరెడ్డి మధుసూదన్ రెడ్డి, ఏర్పేడు మండల ఇంచార్జ్ గున్నేరి కిషోర్ రెడ్డి, ఏర్పేడు మండల అధ్యక్షుడు కూనాటి రమణయ్య యాదవ్, తొట్టంబేడు మండల అధ్యక్షుడు కోగిలి సుబ్రహ్మణ్యం, కోవి చంద్రయ్య నాయుడు, రేణిగుంట సర్పంచ్ నగేష్, రేణిగుంట టౌన్ ప్రెసిడెంట్ ప్రభాకర్, కొత్తపాటి శ్రీనివాస్ రెడ్డి, యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుల్లెట్ జయశ్యామ్ రాయల్, మున్నా రాయల్, ఉత్తరాజి సర్వణ కుమార్, యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శి కంతా ఉదయ్ కుమార్, వయ్యాల మనోహర్ రెడ్డి, యువజన విభాగం అధ్యక్షుడు సురావారి సురేష్, గోర, మైనార్టీ సెల్ ప్రెసిడెంట్ పటాన్ ఫరీద్, నియోజకవర్గం యువజన విభాగం అధ్యక్షులు మునికృష్ణ రెడ్డి,డాక్టర్ వింగ్ ప్రెసిడెంట్ శంకర్, ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ పసల కృష్ణయ్య, ఫజల్, కొల్లూరు హరి నాయుడు, పసల సురేష్, గౌస్ భాష, నారాయణ,శివ కుమార్ యాదవ్, ముద్దుమూడి రవి, సురేంద్ర యాదవ్, ఆశ కిరణ్, మహబూబ్ బాషా, ఆరిఫ్, ఫిరోజ్, బాబు, పులి రామచంద్ర, కంచి గురవయ్య, పంతులు, చెలికం నాగరాజు రెడ్డి, ఆర్కార్డ్ ముత్తు ,కుమార్ ,అస్లాం, సుమతమ్మ, సాగిర బి, షర్మిల ఠాగూర్, సునీత సింగ్, భారతమ్మ,చెంచయ్య నాయుడు, భాస్కర్ ముదిరాజ్, టైలర్స్ శ్రీను,ఖదీర్ బాయ్, అస్సన్ సాహెబ్, షబ్బీర్, ఇరానీ ఖాదర్, బుజ్జమ్మ, పర్వీన్, జ్యోతి, కళావతి, సుబ్రహ్మణ్యం నాయుడు, శ్రీరాములు రెడ్డి, ఆర్ట్ మణి, ఊరందూరు రంగయ్య, రాజేంద్ర, బావాజీ, దేవిక,రాజు, మోహన్ రెడ్డి, రాజారెడ్డి, కేశవ, దాస సుబ్రమణ్యం, మణి,చింతా రాజేంద్ర, గడిపాకుల కిరణ్, కాణిపాకం సురేష్, పోలి గుణ, గంగాధరం, మల్లి మొదలియార్, పుల్లయ్య, జై చంద్రారెడ్డి, అట్ల రమేష్, బాలిశెట్టి శేఖర్, సాయిబాబా నాయుడు, ఆర్కార్డ్ శేఖర్, మణి నాయుడు, వాసు , అంకయ్య, మహేష్ ,ఈశ్వరయ్య, జీవీకేరెడ్డి, జై కృష్ణారెడ్డి శ్రీకాళహస్తి నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి చెందిన ముఖ్య నాయకులు, అనుబంధ విభాగాలు అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, కార్యదర్శులు, వైఎస్ఆర్సీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## టిడిపి నేత దోసకాయల కృష్ణమూర్తిని పరామర్శించిన ఎమ్మెల్యే



**వాకాడు, మేజర్‌న్యూస్:** మండలంలోని దుగ్గరాజపట్నం టిడిపి ప్రధాన కార్యదర్శి దోసకాయల కృష్ణమూర్తి కుటుంబ సభ్యులను గూడూరు ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ పరామర్శించారు. బుధవారం వాకాడు మండలం దుగరాజపట్నం టిడిపి నేత కృష్ణమూర్తి తల్లి ఇటీవల మృతి చెందినది, టిడిపి నేత, మండల ప్రధాన కార్యదర్శి కృష్ణమూర్తి తల్లి చిత్రపటానికి పూలమాలు వేసి ఎమ్మెల్యే నివాళులర్పించారు, కొంతసేపు కృష్ణమూర్తి కుటుంబ సభ్యులతో ఎమ్మెల్యే మర్యాదపూర్వకంగా మాట్లాడి కృష్ణమూర్తికి పార్టీతో పాటు, తాను అండగా ఉంటానని ధైర్యాన్ని నింపారు. అదేవిధంగా మండలంలోని మొలగనూరు గ్రామాలలో టిడిపి నేత మోహన్ రెడ్డి కుటుంబ సభ్యులను, ఎమ్మెల్యే పరామర్శించారు. ఆయ న వెంట మండల పార్టీ కన్వీనర్ మధుసూదన్ రెడ్డి, బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు పురుషోత్తం రెడ్డి, నాయకులు దువ్వూరు అజిత్ కుమార్ రెడ్డి, సన్నారెడ్డి విజయ్ శేఖర్ రెడ్డి, సాగునీటి సంఘం అధ్యక్షుడు తిరుమూరు శ్రీనివాసులు, మాజీ జడ్పిటిసి సభ్యులు ప్రమీల, వాకాడు గ్రూపు ఆలయాల ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ నెల్లూరు సుధాకర్ రెడ్డి, ద్వారకానాథ్ రెడ్డి, తుమ్మల మోహన్ నాయుడు, దువ్వూరు జనార్దన్ రెడ్డి, చరణ్ రెడ్డి, అరుణ్ కుమార్, మామిడి గోవిందయ్య, రవి నాయుడు, ఎంబేటీ. పోలయ్య, వెంకటేశ్, నాయకులు తదితరులు ఉన్నారు.

## తడ కండ్రిగలో ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరణ



**తడ, మేజర్ న్యూస్:** తడ కండ్రిగ అరుంధతి వాడలో బుధవారం పద్మశ్రీ మందకృష్ణ మాదిగ సూచనల మేరకు ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరణ పరిచర్ల యువరాజ్ మాదిగ ఆధ్వర్యంలో జరిగింది మాదిగుల హక్కుల పోరాటం కోసం అందరూ ఏకం కావాలని పిలుపునిచ్చారు ఈనెల 17వ తేదీన హలో మాదిగ చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్, ఎం ఎస్ పి, ఎం ఈ ఎఫ్, అనుబంధ సంఘాల నాయకులు కలిసికట్టుగా పాల్గొనవలసింది పిలుపునిచ్చారు. నాగేశ్వరరావు, ఉచ్చూరు రఘు, ఉచ్చూరు శారద, రఘు, నాగరాజు పాల్గొన్నారు.

## మెడికల్ కళాశాలలు ప్రైవేటీకరణ చేయ రాదు

– ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి



**పుంగనూరు, మేజర్‌న్యూస్:** మెడికల్ కళాశాలను ప్రైవేటీకరణ చేయరాదని బుధవారం ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పట్టణంలోని ప్రవేట్ బస్టాండ్ నందు వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలవేసి పార్టీ నాయకులు కార్యకర్తలతో ర్యాలీగా వెళ్లి ఎమ్మార్వో రాముకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం మెడికల్ కళాశాలలు మంజూరు చేస్తే కూటమి ప్రభుత్వం వాటిని ప్రైవేటీకరణ చేయాలని నిర్ణయించడం తగదని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ రెడ్డప్ప, ఎంపీపీ భాస్కర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ అలీమ్ భాష ,కొండవీటి నాగభూషణం, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కోట గడ్డ అమర్నాథరెడ్డి పెద్ద సంఖ్యలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## తడలో మెగా ఉచిత కంటి వైద్య శిబిరం



**తడ, మేజర్ న్యూస్:** సూళ్లూరుపేట పట్టణంలో అత్యాధునిక వసతులతో నూతనంగా ప్రారంభమైన అమెరికన్ లేజర్ ఐ హాస్పిటల్ సూళ్లూరుపేట పరిసర ప్రాంతాల్లో ఉచిత వైద్యశిబి రాలు నిర్వహిస్తుంది బుధవారం తడ మండలం అండగుండాల గ్రామంలో గ్రామ టిడిపి నాయకులు పర్వత రెడ్డి కోటిశ్వర్ రెడ్డి అభ్యర్థన మేరకు హాస్పిటల్ యాజమాన్యం మెగా ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు 50 మందికి కంటి పరీక్షలు నిర్వహించి తగు సూచనలు సలహాలు అందజేశారు. వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది వైద్య శిబిరం నిర్వహణకు సహకరించిన పర్వత రెడ్డి కోటీశ్వర్ రెడ్డిని డాక్టర్లు హాస్పిటల్ యాజమాన్యం అభినందించారు.

## 16న శ్రీనివాసమంగాపురంలో కార్తీక వనభోజనం

**చంద్రగిరి, మేజర్‌న్యూస్ :** టిటిడికి అనుబంధంగా ఉన్న శ్రీనివాసమంగాపురంలోని శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి వారి ఆలయంలో నవంబరు 16న కార్తీక వనభోజన కార్యక్రమం జరుగనుంది. ఈ కారణంగా నిత్య కల్యాణోత్సవం ఆర్జిత సేవ రద్దయింది. పవిత్రమైన కార్తీక మాసంలో ఇక్కడ వనభోజన కార్యక్రమం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది.

## ఆహార కమిషనర్ సభ్యులు జిల్లాలో ఆకస్మికంగా తనిఖీలు

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** జాతీయ ఆహార భద్రత చట్టం 2013 అమలులో భాగంగా రాష్ట్ర





ఆహార కమిషన్ సభ్యులు బి.కాంతారావు బుధవారం తిరుపతి జిల్లాలో పలు రేషన్ డిపోలను, అంగన్వాడీ కేంద్రాలను స్కూల్ మిడ్ డే మీల్స్ సందర్శించడం జరిగింది. ముందుగా వడమాల పేట మండలంలోని ఎస్బిఆర్.పురంలో రేషన్ డిపో నెంబర్ 1025014 స్టాక్ బోర్డు లేదు, డిపోలో పరిశుభ్రత లేదు, రికార్డు బుక్ ప్రకారం చూసినట్లయితే 34 బస్తాలు ఉండాలి కానీ 25 బస్తాలు మాత్రమే ఉన్నాయి. 9 బస్తాల వ్యత్యాసం ఉంది. దీనిపై తగుచర్యలు తీసుకోవాల్సింది గా అధికారులును ఆదేశించారు. ఎంపీపీ ఎస్ స్కూల్ పర్యవేక్షించేటప్పుడు స్టాక్ రికార్డు మెంటెనెన్స్ లేదు. గుడ్డు బరువు విషయంలో వ్యత్యాసం మూలంగా వీట న్నింటిపై హెడ్ మాస్టర్‌కి మెమో ఇవ్వాల్సిందిగా అధి కారులు ఆదేశించారు. పుత్తూరు మండలం మజ్జి గుంట గ్రామం ఎంపీపీ ఎస్.స్కూల్ రికార్డ్ మెయింటి నెన్స్ లేదు గుడ్డు బరువు విషయంలో వ్యత్యాసం మూలంగా, సాంబార్‌లో నాణ్యతలేని కారణంగా హెడ్మాస్టర్‌కి మెమో ఇవ్వాలని అధికారులను ఆదేశిం చారు. నారాయణవనం మండలం కొండల చెరువు గ్రామం అంగన్వాడి కేంద్రం నందు గుడ్డు బరువు విషయంలో వ్యత్యాసం మూలంగా ఐసిడిఎస్ పిడిని హెచ్చరించి తగుచర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కొండలచెరువు గ్రామంలో ఎంపీపీఎస్ స్కూల్ ఇక్కడ కూడా గుడ్డు విషయంలో వ్యత్యాసం మూలంగా సదరు ఎగ్ కాంట్రాక్టర్ విషయంలో తగుచర్యలు తీసు కోవాలని విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. వడమలపేట గ్రామం జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ఆహరనాణ్యతను పరిశీలించారు. అనం తరం కమిషన్ మెంబర్ కాంతారావు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ భావి భారత పౌరులు తరగతి గదిలో తయారవుతారని చెప్పి కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలను పెట్టుకొని వాటిని సాధించే దశగా అడుగు లు వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారు లు పౌర సరఫరా అధికారి శేషాచలం రాజులు, పౌర సరఫరాల డిఎమ్ బాలకృష్ణ, జిల్లా విద్యాశాఖ అధికారి రమణారావు, ఐసిడిఎస్ పీడీ వసంత భాయ్, లీగల్ మెట్రాలజీ అధికారులు ఎన్.స్వామి, ఫుడ్‌సేఫ్టీ అధికా రులు జగదీష్, ట్రైబల్ వెల్ఫేర్ అధికారులు సోషల్ వెల్ఫేర్ అధికారులు విక్రాంత్ కుమార్,శ్యామ్ సుందర్, తిరుపతి సీఎంఓ సురేష్ పాల్గొన్నారు.

## వి.కోట మేజర్ పంచాయితీ సర్పంచ్ రేసులో జి.యస్.మధు

**వి.కోట, మేజర్‌న్యూస్:**



రాష్ట్రంలో జనవరిలో స్థానిక సంస్థల ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో మండల కేంద్రమైన వి.కోట మేజర్ పంచాయతీకి కూటమి ప్రభుత్వం తరపున వి.కోట గ్రామపంచాయతీలో సీనియర్ తెలుగుదేశం నాయకుడు రాజకీయ చరిత్ర కలిగిన కుటుంబం సామిల్ సుబ్బన్న తనయుడు మధుసూదన్ సర్పంచ్ బరిలో ఉన్నారు. తనకు పంచాయతీలు మెండుగా ప్రజల యొక్క ఆశీస్సులు ఉన్నాయని ప్రజలతో ఎప్పుడు మమ్మకేరమై ప్రజా సేవలు ప్రజలకు అందు బాటులో ఉంటూ ముందుకెళు తున్నారు. అధికారికంగా 5 వేలకు పైగా గృహాలు సుమారు 24 వేలకు పైగా అనాభా గల మేజర్ పంచాయతీ ఆదాయ వనరులు ఓ మోస్తరు లో వస్తుం టాయి. అభివృద్ధి చేయాలంటే ఎంతైనా చేయొచ్చు అనే ఉత్సా హంగా పరిపాలన చేయొచ్చు. కాబట్టే మేజర్ పంచా యతీకి సర్పంచ్‌గా సేవలు చేయడానికి మధు సర్పంచ్ పోటీలో ఉన్నారని వీ.కోటమేజర్ గ్రామపంచాయతీ పగులు అంటున్నారు. అయితే గెలుపూ అంత సులభమేమీ కాదు. వి. కోట మేజర్ పంచా యతీని దశాబ్దాల కాలాలు పాటు టీడీపీ నాయకులే ఏలుతూ వచ్చారు. 2000వ సంవత్సరం నుండి 2020 వరకు తెలుగు దేశం పార్టీకి చెందిన వారే సర్పంచులు గా కొనసాగారు. మధ్యలో కొంత కాలం ప్రత్యేక అధికారుల పాలన జరిగినా వారే కొన సాగారు. కాగా అప్పటికే రాష్ట్రంలో వైసీపీ అధికారంలోకి రావడంతో మొట్టమొదటి సారిగా వి.కోట మేజర్ పంచాయతీపై వైకాపా జెండా రెపరెపలాడింది. అదే ఊపులో ఓ వైపు వైకాపా సర్పంచ్ హయాంలో జరిగిన అభివృద్ధి నినాదంతో మళ్లీ బరిలో ఉంటుండగా,అదే క్రమంలో ప్రస్తుతం టీడీపీ కూటమిగా ఏర్పడి గెలిచి అధికారంలోకి రావడం తో మళ్లీ పంచాయతీని కైవసం చేసుకోవాలనే పట్టుతో తెలుగు దేశం పార్టీ తెలుగుయువత గల్లి ప్రయత్నాలు చేస్తున్నట్లు కనిపి స్తోంది. అయితే వి.కోట మేజర్ పంచాయతీలోని రెండు ప్రధాన వర్గాల ఓటర్లు సర్పంచుల తలరా తలు మార్చే శక్తులుగా కలిగి ఉన్నాయి. ఈ సారి జరిగే ఎన్నికలు అభివృద్ధి వైపా లేక అధికార ప్రభుత్వం వైపా అనేది వేచి చూడాలి. ఇదిలా ఉంటే అధికార కూటమి ప్రభుత్వం వైపు నుండి మండల తెలుగు యువత అధ్యక్షుడు జి.యస్ మధు పేరు సర్పంచ్ అభ్యర్థి గా బలంగా వినవస్తోంది. 2014లో ప్రస్తుత రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సన్నితగా ఉండే కుటుంబం సన్నిహితులుగా పార్టీలోకి అరంగేట్రం చేసిన జి.యస్. మధు రాజకీయ వారసత్వ కుటుంబము.అప్పట్లో సమితీలు ఏర్పడిన తొలి నాళ్లలోనే వారి పెద్దనాన్న జి.యం. రామ కృష్ణప్ప అప్పటి నాలుగు పర్యాయాలు వి.కోట మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్‌గా పనిచేశారు.

## పేటలో బాంబు స్క్వాడ్ తనిఖీలు

**సూళ్లూరుపేట, మేజర్‌న్యూస్:** ఢిల్లీ నగరంలో రెండు రోజుల క్రితం బాంబు బ్లాస్ట్ నేపథ్యంలో తిరుపతి జిల్లా ఎస్పి ఆదేశాల మేరకు సూళ్లూరుపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ మురళీ క్రిష్ణ పర్యవేక్షణ లో బుధవారం సూళ్లూరుపేట పట్టణ ప్రాంతంలో రైల్వే స్టేషన్, ఆర్టీసి బస్టాండ్, చెంగా ళ్ళమ్మ ఆలయం పరిసర ప్రాంతాల్లో బాంబ్ స్క్వాడ్ తో తనిఖీలు ప్రతిష్టాత్మకంగా చేపట్టారు. సిఐ మాట్లాడుతూ భారత దేశంలో ఉగ్రవాదులు అక్కడ అక్కడ మకాం వేసి ప్రజల ప్రాణాలను తీస్తూ సునాక నందం పొందుతున్నారన్నారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో ఎవరైన కొత్త వ్యక్తులు మీకు కనిపించిన పోలీసులకు సమాచారం అందించాలన్నారు. అంతే




కాకుండా ప్రయాణికులు కూడ అప్రమత్తంగా ఉండా లని కోరారు. ఈ కార్యక్ర మంలో సూళ్లూరుపేట ఎస్సై బ్రహ్మ నాయుడు, తడ ఎస్సై కొండప్పనాయుడు, ట్రైనింగ్ ఎస్సైలు, పోలీసులు పాల్గొ న్నారు.

## కరిగిపోతున్న కోడిపిల్లగుట్ట ఎర్రమట్టి

**మట్టి అక్రమ రవాణా చేస్తున్న పట్టించుకోని అధికారులు**
**చర్యలు తీసుకోవాలని ప్రజా సంఘాల నాయకులు వేడుకోలు**

**యర్రావారి పాలెం, మేజర్‌న్యూస్:** మండలంలోని ఉదయ మాణిక్యం గ్రామపంచాయతీలో గల కోడిపిల్లగుట్ట ఎర్రమట్టి అక్రమంగా రవాణా చేస్తున్నారని ఉమ్మడి జిల్లా డప్పు కళాకారుల సంఘం అధ్యక్షుడు వెంకటరమణ తెలిపారు. గత నెల రోజుల క్రితం గుట్టలోని ఎర్రమట్టి అక్రమంగా తరలి స్తున్నారని తహసీల్దార్ పరమేశ్వరస్వామికి ఫిర్యాదు చేశామన్నారు. అప్పుడు ఎర్రమట్టి అక్రమ రవాణాను ఆపడం జరిగిందన్నారు. అయితే మరళా గత నాలుగు రోజులుగా ఎర్రమట్టి హిటాచి



పెట్టి అక్రమ రవాణా చేస్తున్నారని ఆరోపించారు. బండకాడ కమ్మపల్లికి చెందిన హరిత నవీన్ డైరీ వారు ఎర్రమట్టిని అక్రమ రవాణా చేస్తుంటే అధికారులు వారికి అండగా ఉన్నారని ఇది ఎక్కడి న్యాయం అన్నారు. సుమారు 40 ఎకరాల గుట్ట ఉందని, అక్రమార్కుల చెర నుంచి గుట్టల ను రక్షించాలని వేడుకున్నారు. ఎర్రమట్టి అక్రమ రవాణాను అరికట్టా లని కోరారు. ప్రజా ఆస్తులు కాపాడాల్సిన తహసీల్దార్ మట్టి అక్రమ రవాణాను ప్రోత్సహించడం తగదన్నారు. ఈ అక్రమ రవాణా అరికట్టక పోతే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుందని హెచ్చ రించారు.




## తెలుగుదేశం పార్టీకి కష్టపడిన ప్రతి ఒక్కరికి పార్టీ పదవులు

**పార్టీ మండలాలు అధ్యక్షులు ప్రమాణ స్వీకారంలో శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి**

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ మండలం అధ్యక్షులు, క్లస్టర్ ఇన్చార్జిలు, బూత్ కమిటీ కన్వీనర్లు శ్రీకాళహస్యం ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రమాణస్వీకారం చేయడం జరిగింది. శ్రీకాళహస్తి రూరల్, ఏర్పేడు, రేణిగుంట మండలాలు పరిధిలో





నిర్వహించిన తెలుగుదేశం పార్టీ మండల, గ్రామ, వార్డు అధ్యక్షులు, క్లస్టర్, యూనిట్ ఇన్చార్జులు, బూత్ లెవెల్ ఏజెంట్ల ప్రమాణస్వీకారం చేయడం జరిగింది. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి కార్యకర్తకు న్యాయం చేయడమే నా లక్ష్యం అన్నారు. తెలుగుదేశం పార్టీ పార్టీ విజయం కోసం కృషి చేసిన ప్రతి ఒక్కరికి గుర్తింపు లభించేలా



బాధ్యతలు కేటాయించామని, అన్ని వర్గాలకూ సమాన ప్రాతినిధ్యం కల్పించామని ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏర్పేడు మండలం అధ్యక్షులు పి.నాగరాజు నాయుడు, శ్రీకాళహస్తి రూరల్ మండలం అధ్యక్షులు అచ్చింతల కృష్ణయాదవ్. కొట్టం బెడు మండ లం అధ్యక్షులు ఆర్.మునిరాజా నాయుడు, శ్రీకాళహస్తి పట్టణ అధ్యక్షులు జి.విజయ్ కుమార్, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


## విలేకరులు కావలెను

నేటి దినపత్రిక సూర్యలో చిత్తూరు జిల్లాలోని
కింది మండలాల్లో పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.

పూతలపట్టు నియోజకవర్గం :
1.పూతలపట్టు
కుప్పం నియోజకవర్గం :
1. రామకుప్పం.
పలమనేరు నియోజకవర్గం :
1.గంగవరం, 2.బైరెడ్డిపల్లి

కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్: 9346318232
ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్: 6301107116

## స్వదేశీ వస్తువుల కొనుగోలుతోనే దేశ ప్రగతి : అంకయ్య



**చిట్టమూరు మేజర్ న్యూస్:** స్వదేశీ వస్తువుల కొనుగోలుతో దేశ ప్రగతికి బాటలు వేయాలని దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపుమేరకు ప్రతి ఒక్కరూ స్వదేశీ వస్తువుల వినియోగానికి ప్రాధాన్యం పెంచాలని ఆత్మ నిర్భర్ భారత్ చిట్టమూరు మండల సహ కన్వీనర్,భాజపా యువ మోర్చా తిరుపతి జిల్లా కార్యదర్శి అంజూరు అంకయ్య ఆచారి కోరారు.బుధవారం మండలం లోని ఉప్పలమర్తి పంచాయితీ పరిధిలో భారతీయ జనతా పార్టీ నాయకులు మల్లు రమణయ్యతో కలిసి ఇంటింటికి వెళ్లి ఆత్మనిర్భర భారత్ కరపత్రాలను పంపిణీ చేసినట్లు ఓ ప్రకటనలో తెలిపారు. బహుమతులు, వస్త్రాలు, అలంకార సామగ్రి ఏవైనా భారతీయ ఉత్పత్తులనే కొనుగోలు చేయాలని,ఇవన్నీ స్వదేశీ వస్తువులని సగర్వంగా చెప్పుకునేలా ప్రతి పౌరుడు మోడీ పిలుపు మేరకు ఆత్మనిర్భర భారత్ లో భాగస్వామ్యం కావాలన్నారు.ప్రజా ప్రయోజనం కోసం,జాతీయ ప్రయోజనం కోసం స్వదేశీ వస్తువులను కొనుగోలు చేయాలని ప్రచారం నిర్వహించినట్లు కూడా తెలిపారు.

## వైద్య కళాశాలల ప్రైవేటీకరణ వెనక్కి తీసుకోవాలి



**చిల్లకూరు, మేజర్ న్యూస్:** చిల్లకూరు మండలం వల్లిపేడు గ్రామంలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. బుధవారం సాయంత్రం నిర్వహించిన కార్యక్రమంలో ఉమ్మడి నెల్లూరు జిల్లా ఎమ్మెల్సీ %డ% గూడూరు నియోజకవర్గ ఇంచార్జి మెరిగ మురళీధర్ మాట్లాడుతూ ఈ వ్యవహారంపై ఎక్కడ చూసినా ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని అన్నారు. మెడికల్ కళాశాలలు ప్రైవేట్ పరం చేసే నిర్ణయాన్ని కూటమి ప్రభుత్వం వెనక్కి తీసుకోక తప్పదని ఎంఎల్సీ మేరుగ మురళీధర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చిల్లకూరు మండలం అధ్యక్షులు యద్దల మధుసూదన్ రెడ్డి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఓడూరు బాలకృష్ణ రెడ్డి, చెడిమాల సీనియర్ నాయకులు పిచ్చయ్య నాయుడు, ఎంపీటీసీ చెంగయ్య, తోనుకుమాల సర్పంచ్ చక్రపాణి రెడ్డి, సర్పంచ్ వెంకటరమణయ్య, బల్లవోలు కిరణ్ కుమార్ రెడ్డి, చిల్లకూరు మండల మైనారిటీ నాయకులు ఇస్మాయిల్, తదితర నాయకులు పాల్గొన్నారు.

## పేదలకు సొంతింటి కల నెరవేరుస్తున్న కూటమి ప్రభుత్వం

**– ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్**



**నగరి మేజర్ న్యూస్:** నగరి మున్సిపాలిటీ నందు జరిగిన గృహప్రవేశాల కార్యక్రమం లో పాల్గొన్న ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన 17 నెలల్లో పి ఎం ఏ వై-ఎన్ టి ఆర్ పథకం లో 3 లక్షల ఇండ్ల నిర్మాణం పూర్తి చేసి నేడు అప్పగిస్తున్నాం . ఇందులో నగరి అర్బన్ – 552 ఇండ్లు, పుత్తూరు అర్బన్ – 97 ఇండ్లు పూర్తి –కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారం తో ఇండ్ల నిర్మాణం పూర్తి చేసాం 2014–19 కాలంలో టిడిపి హయాంలో 8 లక్షల ఇండ్లు నిర్మించి ఇచ్చాము. ఇప్పుడు మరో 3 లక్షలు ఇండ్లు పేదలకు అందిస్తున్నాం. వివిధ దశల్లో నిర్మాణం లో ఉన్న ఇండ్లను త్వరలో పూర్తి చేసి అందిస్తాం.. (కొత్తవి ఇప్పటికే నగరి మున్సిపాలిటీ నందు 460 ఇండ్లు మంజూరు చేశాం కొత్త విభాగం) పుత్తూరు మున్సిపాలిటీ కు 326 ఇండ్లు మంజూరు చేశాం. ఒక్కో ఇంటికి రు.2.50 లక్షలు ఎలిజిబల్ ఉన్న ప్రతి ఒక్కరికీ పక్కా ఇండ్లు మంజూరు చేస్తాం అలాగే ఇండ్ల స్థలాలు లేని వారికి గ్రామీణ ప్రాంతాల్లో 3 సెంట్లు పట్టణ ప్రాంతాల్లో 2 సెంట్లు ఇంటి స్థలాలు ఇస్తాం.

## ఏరూరులో యూరియ పంపిణీ

**చిల్లకూరు, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ఏరూరు గ్రామ పంచాయతీలో రైతులకు యూరియా కార్డులు, యూరియ కట్టలు పంపిణీ ప్రారంభించారు. ఏరూరు లోని సచివాలయం వద్ద రైతులకు యూరియాను అందజేశారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ అసిస్టెంట్ అది నారాయణ రెడ్డి, టిడిపి నాయకులు పుడ్డిపర్తి ప్రవీణ్ రెడ్డి, ఉడత శీనయ్య, ఉడత రాజయ్య పాల్గొన్నారు.



# వైద్య విద్య ప్రేవేటీకరణపై సూళ్లూరుపేటలో వైసిపి ర్యాలీ అదుర్స్...




**సూళ్లూరుపేట : మేజర్, న్యూస్:** రాష్ట్ర వ్యాప్తముగా వైస్సార్సీపీ అధినేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్రంలో జరుగుతున్న వైద్య విద్య ప్రేవేటీకరణకు వ్యతిరేకంగా నిర్వహిస్తున్న ప్రజా ఉద్యమం లో భాగంగా బుధవారం సూళ్లూరుపేట లో కూడా వైసీపీ అద్వర్యం లో బారీ నిరసన ర్యాలీ కార్యక్రమము విజయవంతు చేశారు, సూళ్లూరుపేట పట్టణ ప్రాంతం లో ఉన్న వైసీపీ కార్యాలయం వద్ద నుండి మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య,ఎంపీపీ అల్లూరు అనిల్ కుమార్ రెడ్డి సారథ్యం లో నియోజకవర్గం లోని అన్ని మండలాల నుండి వచ్చిన నేతలు,కార్యకర్తలు ఈ నిరసన ర్యాలీ లో పాల్గొన్నారు, ర్యాలీ అనంతరం రాష్ట్రం లో వైద్య విద్య ప్రేవేటీకరణకు వ్యతిరేకిస్తూ వెంటనే ప్రేవేటీకరణను మానుకోవాలని డిమాండు చేస్తూ నినాదాలు చేశారు. అనంతరం ఆర్ డి ఓ కార్యాలయం లో ఏ ఓ . రవి కుమార్ కు వైసీపీ నేతలు మెమోరాండం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్ మోహన్ రెడ్డి పేద విద్యార్దులకు అందుబాటులో తీసుకు రావాలన్న ఉద్యేశ్యంతో దేశంలో ఏరాష్ట్రంలో లేని మెడికల్ కాలేజీలను మన రాష్ట్రంలో 17 కాలేజీలను మంజూరు చేసిన ఘనత ఆయనకే సాధ్యపడింది. అన్నారు . అయితే కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత వారి కన్ను మెడికల్ కాలేజీలపై పడిందని ఆ కాలేజీలను ప్రవేట్ వ్యక్తుల చేతుల్లో పెట్టి పెద విద్యార్దులకు ద్రోహం చేసేందుకు కార్యచరణ చేపట్టారని . ఆ విషయాన్ని పసికట్టిన ప్రజా నాయకుడు కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ ఉద్యమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలి అన్నారు. ఆయన ప్రజల కోసం ఏ కార్యక్రమం చేపట్టినా ప్రజలు సహకరిస్తూ మమ్ములను ముందుకు నడిపిస్తున్నారని అన్నారు. కార్యక్రమం లో యన్ సిసిబి .....మాజీ చైర్మన్ సత్యనారాయణ రెడ్డి,నాయుడుపేట మునిసిపల్ చైర్మన్ దీపికా , మాజీ డీసీఎంస్ డైరెక్టర్ జెట్టి వేణుయాదవ్, కౌన్సిలర్లు మిజురు రామకృష్ణ రెడ్డి,

## రాష్ట్రంలో మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణ చేయడం.. విద్యార్థుల జీవితాలు అంధకారంలోకి

**– నిరసన ర్యాలీలో వైఎస్ఆర్సిపి నియోజకవర్గ ఇన్చార్జ్ నూకతోటి రాజేష్**



**సత్యవేడు, మేజర్న్యూస్:** రాష్ట్రంలో మెడికల్ కళాశాలను ప్రైవేటీకరణ చేయడం తగదని నియోజకవర్గ వైఎస్ఆర్సిపి ఇంచార్జ్ నూకతోటి రాజేష్ అన్నారు. మెడికల్ కళాశాలను ప్రైవేటీకరణ చేయడాన్ని వ్యతిరేకిస్తూ వైయస్ఆర్సీపీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు బుధవారం సత్యవేడులో వైయస్ఆర్సీపీ మండల కన్వీనర్ సుశీల్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన నిరసన ర్యాలీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా నూకతోటి రాజేష్ మాట్లాడు తూ రాష్ట్రంలో మెడికల్ కళాశాలను ప్రవేటీకరణ చేయడాన్ని ప్రభుత్వం స్వస్తి పలకాలన్నారు.17 మెడికల్ కళాశాలలో 10 మెడికల్ కళాశా లను ప్రైవేటీకరణ చేయడానికి ప్రభుత్వం కసరత్తు ప్రారంభించద న్నారు. అయితే దీనివల్ల నిరుపేద విద్యార్థులకు వైద్య విద్యను అభ్యసించే అవకాశాలు సన్నగిల్లె అవకాశాలు ఉంద న్నారు. దీంతోపాటు మెడికల్ కళాశాల ప్రైవేటీక రణతో వైద్య విద్య అభ్యసించడానికి విద్యార్థులకు ఆర్థిక భారం పెరుగుతుందన్నారు. అనంతరం ర్యాలీగా బయలుదేరి తహసిల్దార్ కార్యాలయానికి చేరుకున్నారు.తదనంతరం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసిన తర్వాత స్థానిక తహసిల్దారు రాజశేఖర్కు దీనిపై వినతి పత్రం సమర్పించారు.ఈ కార్యక్రమంలో వివిధ మండలాల వైఎస్ఆర్ సీపీ నాయకులు ఏపీఎం బాలాజీ రెడ్డి, బిరేంద్ర వర్మ,నిరంజన్ రెడ్డి, బుజ్జి రెడ్డి, బెల్ట్ రమేష్, మస్తానమ్మ,పలని,పామాంజి రాజేష్, శ్రీధర్ రెడ్డి, పెద్దిరెడ్డి వంశి రెడ్డి,సురేష్ కుమార్, అపరంజి రాజు, శ్యామ్ జెబిఆర్ మునిరత్నం, చిన్న దొరై, మహేష్ రెడ్డి, హరిచంద్ర రెడ్డి, చలపతిరాజు, భాస్కర్ నాయుడు, గవర్ల కిష్టయ్య, మాధవి, ధనంజయ రెడ్డి, లాల్ బాబుయాదవ్, మనీ నాయుడు, దయాకర్ రెడ్డి, దామోదర్ రెడ్డి, మల్లికార్జున్ రెడ్డి, ఉజ్వల రెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అక్షర జ్యోతి శ్యామలాదేవికి అశ్రునివాళి

**మాజీ ఎమ్మెల్సీ విటపు బాలసుబ్రమణ్యం**



**ఎస్ఆర్ పురం మేజర్ న్యూస్:** పేద విద్యార్థులకు విద్య కోసం కనీస అవసరాల కోసం కృషిచేసి ఉపాధ్యాయురాలిగా అత్యుత్తమ సేవలు అందించిన శ్యామలాదేవి మంగళవారం సాయంత్రం శివైక్యం చెందారు. బుధవారం మాజీ ఎమ్మెల్సీ విటపు బాలసుబ్రమణ్యం విజయం విద్యా సంస్థల అధినేత తేజోమూర్తి దంపతులు పలు ఉపాధ్యాయ బృందాలు ఉపాధ్యాయ నాయకులు విద్యార్థులు భారీగా శ్యామల దేవి భౌతికయానికి పూలహారం వేసి నివాళులర్పించారు ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో గంగమ్మ గుడి వద్ద చిత్తూరు పుత్తూరు రోడ్డుపై శ్యామలాదేవి చిత్రపటంతో భారీ ర్యాలీ నిర్వహించారు అనంతరం కొవ్వొత్తులు వెలిగించి నివాళులర్పించారు ఈ సందర్భంగా వేటపు బాలసుబ్రమణ్యం మరియు పలువురు విద్యావేత్తలు మాట్లాడుతూ విద్యాభివృద్ధికి చేసిన సేవలను కొనియాడారు అలాగే పేద విద్యార్థులకు పుస్తకాలు బోధన సామాగ్రి బోధన నేతల సామగ్రి తో పాటు విద్య వైద్యం కొన్ని ఆడారు సేవల దేవి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని ప్రతిజ్ఞ చేశారు.

## భక్తుల ప్రసాద వినియోగ పరిమాణ పెంపుకు ధర్మకర్తల మండలి ఆమోదం

**–ఆలయ అభివృద్ధిపై ధర్మకర్తల మండలి చైర్మన్ పద్మనాభరాజు ఆధ్వర్యంలో పలు కీలక నిర్ణయాలు.**

**సత్యవేడు మేజర్ న్యూస్:** నియోజకవర్గ నాగలాపురం మండలం సురుటుపల్లి శ్రీపల్లికొండేశ్వర స్వామి ఆలయ ధర్మకర్తల మండలి తొలి సమావేశం బుధవారం జరిగింది.ఆలయకార్య నిర్వాణాధికారి కార్యాలయంలో ఆలయ చైర్మన్ పద్మనాభరాజు అధ్యక్షతన,ఈవో లత పర్యవేక్షణలో నిర్వహించిన ధర్మకర్తల మండల సమావేశంలో ఆలయ అభివృద్ధి, భక్తుల సౌకర్యాలపై తీసుకోవాల్సిన నిర్ణయాలపై సుదీర్ఘంగా చర్చించి పలు నిర్ణయాలను ఆమలు చేయడానికి ఆమోదించారు. ఇందులో భాగంగానే ప్రతిరోజు స్వామివారికి సమర్పించు నైవేద్యం భక్తులకు వినియోగం చేయుటకు సరిపోనందున దాని పరిమాణం నాలుగు కేజీలకు పెంచుతూ తగిన అనుమతి ఉత్తర్వులకు ఉన్నతాధికారులకు పంపాలని ఆలయ ఈవోను కోరారు.దేవస్థానం గోశాలలో గల 56 గోవుల సంరక్షణ నిమిత్తం ప్రస్తుతం పనిచేయు చున్న 2 సంరక్షకులతో పాటు అదనముగా ఒకరిని నియమించడానికి ఆమోదించారు.ప్రతిరోజు ఆలయం ఉదయం 5 గంటలకు తెరచి స్వామి అమ్మవార్ల అభిషేకములు ప్రారంభమయ్యే సమయానికి గోపూజ నిర్వహించాలి. ఆలయం నందు స్వామి అమ్మవార్ల దర్శనానికి వచ్చే భక్తులకు చేసే స్వామి సేవ విషయంలో ప్రస్తుతం పనిచేయుచున్న అర్చకులు సరిపోనందున అదనముగా ఇద్దరు తెలుగు అర్చకులు నియమించడానికి ధర్మకర్తల మండలి సభ్యులు ఆమోదం తెలిపారు.అనంతరం దేవస్థానం నందు అక్టోబర్ నెలలో జరిగిన జమాఖర్చులు వివరాలు పరిశీలించి ఆమోదించారు.ఈ సమావేశంలో పాలక మండల సభ్యులు శ్రీనివాసులు నాయుడు, క్రిష్టయ్య, నెల్సన్ మండేలా, హంసరుద్రయ్య, దేవిధనశేఖర్, జయంతిమునికుమార్, కవిత చంద్రశేఖర్, నాగ భూషణమ్మ మాస్థాన్,ఆలయ అర్చకులు కార్తికేశన్ తదితరులు పాల్గొన్నారు.



## మురళీమోహన్‌కు ఛాంబర్ ఆఫ్ కామర్స్ సన్మానం



**తిరుపతి సిటీ, మేజర్‌న్యూస్:** రాష్ట్ర సూక్ష్మ,చిన్న,మధ్య తరగతి పరిశ్రమల డైరెక్టర్ గా నియమితులైన మురళీమోహన్ (చిన్న బాబు)ని, బుధవారం తిరుపతి జిల్లా చాంబర్ ఆఫ్ కామర్స్ కార్యవర్గ సభ్యులు అభినందనలు తెలిపారు. మురళీమోహన్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ నందు సూక్ష్మ, చిన్న, మధ్య తరగతి పరిశ్రమల అభివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తామని డైరెక్టర్ మురళీమోహన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా చాంబర్ఆఫ్ కామర్స్ అధ్యక్షులు కెవి.చౌదరి,సెక్రటరీ రఘురాం రెడ్డి , తిరుపతి చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు మోహన్ రాజు,తిరుపతి జిల్లా ఎఫ్ఎంసిజి డిస్ట్రిబ్యూటర్స్ అసోసియేషన్ సెక్రటరీ మధుసూదన్ రావు,కొమ్మినేని మోహన్ బాబు పాల్గొన్నారు.

## టీడీపీ మండల అధ్యక్షులు, క్లస్టర్ ఇన్చార్జులు ప్రమాణ స్వీకారం



**ఏర్పేడు, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శాసన సభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పేడు మండలం క్లస్టర్, బూత్, గ్రామ కమిటీలు ప్రమాణస్వీకారం చేశారు. ఏర్పేడు మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పి.నాగరాజు నాయుడు గ్రామాలు వారికి సభ్యులు చేత ప్రమాణ స్వీకారం చేయించారు. వారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏర్పేడు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మెడికల్ కాలేజీలో ప్రైవేటీకరణకు నిరసనగా కదం తొక్కిన ప్రజలు

**భారీ ర్యాలీలో పాల్గొన్న జిల్లా అధ్యక్షులు భూమున కరుణాకర్ రెడ్డి, మాజీ డిప్యూటీ సీఎం నారాయణస్వామి**



**గంగాధర నెల్లూరు, మేజర్‌న్యూస్:** చంద్రబాబు కూటమి ప్రభుత్వం మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేస్తున్న నేపథ్యంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పిలుపుమేరకు గంగాధర నెల్లూరు నియోజకవర్గంలో బుధవారం భారీ ర్యాలీతో నిరసన కార్యక్రమం జరిగింది. గంగాధర నెల్లూరు నియోజకవర్గ సమన్వయకర్త కృపా లక్ష్మీ అధ్వర్యంలో ర్యాలిని జీడి నెల్లూరు మండల కేంద్రానికి చేరుకుని, ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంకు వద్ద నుండి చిత్తూరు పుత్తూరు జాతీయ రహదారిపై తహసిల్దార్ కార్యాలయం వరకు భారీ ర్యాలీగా వచ్చి నిరసన కార్యక్రమం జరిగింది. ఈ నిరసన ర్యాలీలో జిల్లా పార్టీ అధ్యక్షులు భూమన కరుణాకర్ రెడ్డి, మాజీ డిప్యూటీ సీఎం నారాయణస్వామి, నియోజకవర్గ పరిశీలకులు రాజశేఖర్ రెడ్డి పాల్గొన్నారు. గంగాధర నెల్లూరు నియోజకవర్గంలోని ఆరు మండలాల ప్రజలు నాయకులు మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం గంగాధర నెల్లూరు మండల కేంద్రంలో మండల రెవెన్యూ కార్యాలయంలో డిప్యూటీ తహసిల్దార్‌కు చంద్రబాబు కూటమి ప్రభుత్వం మెడికల్ కాలేజీలో ప్రైవేటీకరణ చేస్తున్న చర్యలను రద్దు చేయాలని వినతి పత్రం సమర్పించారు. పేద విద్యార్థులు వైద్య అభ్యసించాలంటే కోట్లు ఖర్చు అవుతుందని, గత ప్రభుత్వంలో మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి దాదాపు 17 మెడికల్ కాలేజీలోను నిర్మించారని, ప్రస్తుత చంద్రబాబు ప్రభుత్వం ప్రైవేటీకరణ చేస్తే పేద విద్యార్థుల భవిష్యత్తు నాశనమవుతుందని తక్షణమే ప్రైవేటీకరణ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు గురవారెడ్డి, ఆరు మండల పార్టీ అధ్యక్షులు వెంకటరెడ్డి, విజయ్ కుమార్, శేఖర్‌రాజు, మణి, పద్మనాభరెడ్డి, ఎంపీపీలు అనిత జడ్పిటిసిలు సుకుమార్, ధనంజయ వర్మ, వైస్ ఎంపీపీ హరిబాబు, మది వానన్, నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రేపటి నుంచి పంచగవ్య వైద్య మహా సమ్మేళనం



**తిరుపతి సిటీ, మేజర్‌న్యూస్:** తిరుపతి ఆడిటోరియంలో శుక్రవారం నుండి ఆదివారం వరకు మూడు రోజులు(14,15,16 తేదీలలో) 13వ పంచగవ్య వైద్య మహా సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు పంచగవ్య మెడికల్ సైన్సెస్ వ్యవస్థాపకుడు నిరంజన్ కె.వర్మ,అఖిలభారత గో సేవ ఫౌండేషన్ కోఆర్డినేటర్ బాలకృష్ణ గురుస్వామి, గో ఆధారిత వ్యవసాయనిపుణురాలు గొంది ఝాన్సీ లక్ష్మీబాయిలు తెలిపారు. ఈ మేరకు బుధవారం తిరుపతి ప్రెస్క్లబ్లో కార్యక్రమానికి సంబంధించిన ఆహ్వాన పత్రికను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ పంచగవ్య విద్యాపీఠం, పంచగవ్య డాక్టర్స్ అసోసియేషన్ సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తుందన్నారు. ఈమహాసమ్మేళనానికి దేశం నలుమూలల నుండి పంచగవ్య వైద్య శాస్త్రంపై పని చేస్తున్న శాస్త్రవేత్తలు, పంచగవ్య ఉత్పత్తి నిర్వాహకులు, గోశాల నిర్వాహకులు, గో సంరక్షకులు సుమారు 1200 మందికి పైగా సదస్సులో పాల్గొంటారని వారు చెప్పారు. ఈ సదస్సు ఉదయం 9 నుండి 11గంటల వరకు ప్రారంభ అధ్యాయం, మధ్యాహ్నం ఒకటిన్నర నుండి సాయంత్రం ఐదు వరకు సాంకేతిక అధ్యాయం నిర్వహిస్తున్నామన్నారు. ఈ సదస్సులో శాస్త్రవేత్తలు,వైద్య శాస్త్ర విద్యను పూర్తిచేసిన 201 మంది విద్యార్థులు పరిశోధన పత్రాలు సమర్పిస్తారని, వారికి అడ్వాన్స్ డిప్లమా ఇన్‌పంచగవ్య తెరఫీ సర్టిఫికెట్లు అందించబడుతుందన్నారు. ఈ రంగంలో విశిష్ట సేవలు అందించిన వారికి విద్యా వారధి అనే అత్యుత్తమ గౌరవ ప్రధానం చేయబడుతుందని తెలియజేశారు.

### ఘనంగా తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి

## ఆర్.పి.శ్రీనివాసులు జన్మదిన వేడుకలు







**తిరుపతి, మేజర్‌న్యూస్:** తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి, తిరుపతి నగర 43వ వార్డ్ యూనిట్ ఇన్చార్జ్ ఆర్. పి. శ్రీనివాసులు జన్మదిన వేడుకలు బుధవారం తిరుపతిలో ఘనంగా జరిగాయి. ఆర్పి శ్రీనివాసులకు పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు, జనసేన బిజెపి నాయకులు కలసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్తులో ఆర్పి శ్రీనివాసులు మరెన్నో ఉన్నత పదవులు అలంకరించాలని నాయకులు ఆకాంక్షించారు. రాష్ట్ర శాప్ చైర్మన్ రవి నాయుడు, రాష్ట్ర యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహయాదవ్, రాష్ట్ర గ్రీనరీ అండ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ చైర్మన్ మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ, నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్ ఆర్ సి మునికృష్ణ లను తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి ఆర్‌పిశ్రీనివాసులు కలసి వారి ఆశీస్సులను అందుకున్నారు. పార్టీ నాయకులు కార్యకర్తలు ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆర్‌పి.శ్రీనివాసులు తెలుగుదేశం పార్టీలో క్రమశిక్షణ గల కార్యకర్తగా, నాయకుడిగా ఎదిగారని, తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శిగా రాష్ట్ర వ్యాప్తంగా పార్టీ బలోపేతానికి ఎంతో కృషి చేశారని కొనియాడారు. ఆర్‌పి.శ్రీనివాసులు తెలుగుదేశం పార్టీ పట్ల నిబద్ధత కలిగిన వ్యక్తి అని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌ల మార్గదర్శకత్వంలో పార్టీ బలోపేతం కోసం అకుంఠిత దీక్షతో ముందుకు వెళుతున్నారని పార్టీ నాయకులు కొనియాడారు. ఆర్పి శ్రీనివాసులుకు పార్టీ నాయకులు, కార్యకర్తలు, సహితులు, స్నేహితులు భారీ కేకును కట్ చేసి తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో టౌన్ బ్యాంకు మాజీ డైరెక్టర్లు బాల సుబ్రమణ్యంరెడ్డి, ఆర్‌ముని. రామయ్య, రామ్మూర్తి రాయల్, టిడిపి తిరుపతి పార్లమెంటు కార్యదర్శి చెంబకూరు రాజయ్య, సుబ్రహ్మణ్యం రాయల్, జయకుమార్, పార్టీ నాయకులు ఉన్నారు.



## నగరిలో శ్రీ కాలభైరవ స్వామికి విశేష అష్టమి పూజలు



**నగరి, మేజర్‌న్యూస్:** నగరి మున్సిపాలిటీ నగరి పట్టణంలో శ్రీ కాలభైరవ స్వామి ఆలయంలో విశేషమైన అష్టమి సందర్భంగా స్వామివారికి పాలు పెరుగు పంచామృతం చందనం పన్నీరు మొదలగు సుగంధ ద్రవ్యములతో వేదమంత్రోత్సవ ప్రత్యేక పూజలు అభిషేకం జరిగాయి. మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు విచ్చేసిన భక్తులందరికీ ప్రసాదములు వితరణ చేయబడినది. డిసెంబరు 12వ తేదీ జరుగు మహా కార్తికాష్టమి సందర్భంగా ప్రత్యేక యాగశాలలో ఏర్పాటు చేయబడుతుందని విశేషమైన పూజలు జరుగుతుందని ఆలయ నిర్వాహకులు తెలిపారు, పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కాగలరన్నారు.

## పూటకో వేషం.. రోజుకో మోసం..

**నాయుడుపేటలో ఘరానా మోసగాళ్లు అరెస్ట్..!**

**ఏపీఆర్‌డీ పేరుతో ప్రజలను మోసం చేసిన ఇద్దరు వ్యక్తులుఅరెస్టు**

**నాయుడుపేటలో పోలీసుల దర్యాప్తులో బయటపడిన మోసం**

**వివరాలు వెల్లడించిన నాయుడుపేట అర్బన్ సీఐ బాబి**



**తిరుపతి, మేజర్‌న్యూస్:** కాస్త నమ్మితే చాలు ఎవరైనా మోసం చేయడానికి రెడీగా ఉంటారు. మనలో చాలా మంది కూడా ఎవరైనా నమ్మకంగా నాలుగు మాటలు చెబితే.. వెంటనే వారు ఎవరు అనేది కూడా ఆలోచించకుండా నమ్మేస్తాం. అలా నమ్మేవారిని మోసం చేసే వాళ్లు మన చుట్టూనే ఉంటారన్న విషయం మర్చిపోకూడదు. నాయుడుపేటలో ఓ ఘరానా మోసగాళ్లు వ్యవహారం తాజాగా బయటపడింది. ఓ ఘరానా మోసగాళ్లు వ్యవహారం తాజాగా బయటపడింది. పూటకో వేషం.. రోజుకో మోసం చేస్తూ.. అమాయకులు దోచుకున్నారు. నకిలీ ఏపీఆర్‌డీ సంస్థపేరుతో చలామణీ అవుతూ ప్రజలను నట్టేట ముంచారు. చివరకు పాపం పండి నాయుడుపేట పోలీసులకు దొరకడంతో సదరు మోసగాళ్లు బండారం బయటపడింది. పూర్తి వివరాలకు వెళితేఏపీఆర్‌డీ పేరుతో పేద ప్రజలను మోసం చేసిన ఇద్దరిని అరెస్టు చేసినట్లు నాయుడుపేట అర్బన్ సీఐ బాబీ తెలియజేశారు. నాయుడుపేట మండలం అన్నమేడు గ్రామానికి చెందిన దొనపర్తి సాధన ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఈ కేసు నమోదు చేసి దర్యాప్తు చేసినట్లు సీఐ బాబీ తెలియజేశారు. బాలాయపల్లి గ్రామానికి చెందిన కొమ్మూరు గురు ప్రసాద్ అలియాస్ ప్రసాద్ రెడ్డి అలియాస్ ప్రసాద్, ఓజిలి మండలం కుందాం గ్రామానికి చెందిన సగ్గం శిల్ప ప్రియాంక అనే ఇద్దరు కలిసి ఏపీఆర్డీ అనే సంస్థను ఏర్పాటు చేసి పేద ప్రజలకు ఇళ్లు, స్థలాలు, కార్లు ఇస్తామని నమ్మబలికారన్నారు. ఈ నమ్మకంతో సాధన వంటి ఏజెంట్ల ద్వారా పేదల నుండి డబ్బులు వసూలు చేసి సుమారు రూ 25 లక్షలు మోసగించినట్లు ఆరోపణలు ఉన్నాయన్నారు. ఈ కేసు దర్యాప్తులో భాగంగా నాయుడుపేట పట్టణంలోని కరెంట్ ఆఫీస్ దగ్గర వీరు కార్యాలయంగా ఉపయోగిస్తున్న ఇంటిపై దాడి చేసి విలువైన పత్రాలు, మొబైల్ ఫోన్లు, ప్రామిసరీ నోట్లు, స్టాంపులు, రసీదు పుస్తకాలు స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. అరెస్టు చేసిన గురు ప్రసాద్, శిల్ప ప్రియాంకలను రిమాండ్‌కు తరలించినట్లు సీఐ బాబీ తెలిపారు.



# మహిళలకు పెద్దపీట వేసింది ప్రధాని మోదీ..

## రాష్ట్ర బిజెపి అధ్యక్షులు పివిఎన్ మాధవ్



**తిరుపతి, మేజర్‌న్యూస్:** భారతీయ జనతాపార్టీ ఆవిర్భంచిన తరువాత జాతీయ స్థాయిలో మహిళా మోర్చా మాత్రమే ఏర్పాటు చేయడం జరిగింది అని ఎపి బిజెపి చీఫ్ పివిఎన్ మాధవ్ వివరించారు. మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు నిషీధా రాజు ఆత్మీయ సమావేశం బుధవారం తిరుపతిలో జరిగింది. ఈ ఆత్మీయ సదస్సులో బిజెపి రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ మాట్లాడుతూ బిజెపి ఏర్పడిన సందర్భంగా ఆనాడు రాజమాత విజయరాజ్ సింధియా నియమించారు.కాలక్రమంలో ఏడు మోర్చాలు పార్టీకి అనుబంధం గా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మహిళలకు బిజెపిలో తొలి నుంచీ ప్రాధాన్యత ఇచ్చారు. మహిళా మోర్చా రాబోయే ఎన్నికల్లో పోటీ చేసేందుకు సిద్ధంగా ఉండాలని మాధవ్ పిలుపు ఇచ్చారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మహిళలు కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న విషయం తెలిసిందే అన్నారు. నిషిధారాజు రాష్ట్ర వ్యాప్తంగా పర్యటించాలన్నారు. కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ చాలా ఆసక్తికరంగా మాట్లాడారు. మహిళా మోర్చా వేదిక పై మూడు దశాబ్దాల పైబడి పార్టీలో పని చేసిన నేతలు ఉండడాన్ని వివరిస్తూ సంతోషం వ్యక్తం చేశారు. నిషిధారాజు తండ్రి రాజకీయ నేత అటువంటి కుటుంబ నేపథ్యంతో పరివారసంస్థలకు అతి దగ్గరగా ఉండే నిషిధారాజు కుటుంబం పార్టీ అభివృద్ధికి కృషి చేస్తోందన్నారు. నిషిధా రాజు పార్టీ కి చేసిన సేవలు పార్టీ ఎప్పుడూ గుర్తుంచుకుంటు ఉందన్నారు. రాజ్యసభ సభ్యులు పాకా వెంకట సత్యనారాయణ మాట్లాడుతూ మహిళలు కోసం కేంద్ర ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న విషయం వివరించారు. రాష్ట్ర వ్యాప్తంగా మహిళా నేతలు ఇక్కడకు రావడాన్ని అభినందించారు. బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు మండలి బిజెపి పక్ష నేత ఎమ్మెల్సీ సోము వీర్రాజు మాట్లాడుతూ బిజెపి లో మహిళా నేతలు చాలా యాక్టివ్ గా పని చేసిన సందర్భాలు ప్రస్తావించారు. నిషిధారాజు కుటుంబం సంఘ్ పరివారంతో మమేకమైన కుటుంబం అన్నారు. సమావేశం నిర్వహణ పార్టీ ఉపాధ్యక్షురాలు నిర్మలా కిషోర్ నిర్వహించారు. మహిళ మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు నిషిధారాజు మాట్లాడుతూ నాకు ఇచ్చిన భాద్యతలు పార్టీ మెచ్చే విధంగా పనిచేస్తానన్నారు. కార్యక్రమం లో బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాలిగ్రామ లక్ష్మీ ప్రసన్న, సన్నా రెడ్డి దయాకర్ రెడ్డి, రమేష్ నాయుడు , టిటిడి బోర్డు సభ్యులు భాను ప్రకాష్ రెడ్డి, విష్ణు వర్ధన్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు సామంచి శ్రీనివాస్, అధికార ప్రతినిధి ముళ్ళపూడి రేణుక, ఆదిలక్ష్మి, గాయిత్రి తదితరులు పాల్గొన్నారు.

# మెడికల్ కాలేజీలపై పీపీపీ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలి

## చంద్రబాబు వంచనపై కదం తొక్కిన వైకాపా శ్రేణులు





**చిత్తూరు ప్రతినిధి, మేజర్ న్యూస్:** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మెడికల్ కాలేజీల పై తీసుకున్న పీపీపీ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని వైకాపా జిల్లా ఇన్చార్జి భూమాన కరుణాకర్ రెడ్డి తెలిపారు. బుధవారం చిత్తూరు నియోజకవర్గ వైకాపా ఇన్చార్జి విజయానంద రెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులు, యువత, వైసిపి నాయకులు, మహిళలు గంగినేని చెరువు వద్ద నుండి ఆర్డీవో కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి ఆర్డీవో కార్యాలయంలో ఏవో మురళికి వినతి పత్రాన్ని సమర్పించారు. అనంతరం జిల్లా వైకాపా ఇంచార్జ్ భూమన కరుణాకర్ రెడ్డి, ఎంసి విజయానంద రెడ్డి మీడియాతో మాట్లాడుతూ స్వాతంత్ర్య భారతదేశంలో కనీవినీ ఎరుగని విధంగా 17 మెడికల్ కాలేజీలను సాధించి జాతికి అంకితం చేసిన నాటి ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆశయానికి తూట్లు పొడుస్తూ వాటిని తమ బినామీలకు కట్టబెట్టే ప్రయత్నాన్ని చేస్తున్న చంద్రబాబు తన అభిప్రాయాన్ని ఉపసంహరించుకోవాలని తెలిపారు. గతంలో ప్రభుత్వ రంగ సంస్థలను తన కోటరీకి ధారాదత్తం చేసిన చంద్రబాబు ప్రస్తుతం ఆంధ్ర యువతకు ఆశాదీపమైన మెడికల్ కాలేజీలను తన స్వప్రయోజనాలకోసం తన మిత్రులకు, బినామీలకు ధారాదత్తం చేయాలని చూస్తున్నాడని నిప్పులు చెరిగారు. మెడికల్ కాలేజీలను పీపీపీ విధానం నిర్ణయానికి స్వస్తి చెప్పాలని లేని పక్షంలో తమ ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు నియోజకవర్గ పరిశీలకులు రెడ్డెప్ప , డిప్యూటీ మేయర్ చంద్రశేఖర్, ఐదవ డివిజన్ కార్పొరేటర్ హరిణి రెడ్డి, విద్యార్థులు , యువకులు, మహిళలు , వైసిపి శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





# యువతే దేశ సంపద :భాను ప్రకాష్ రెడ్డి

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** ప్రపంచంలో ఏ దేశంలో లేని విధంగా అత్యధిక శాతం యువత మన దేశంలో ఉన్నారని, భారతదేశం సంపద యువతేనని టిటిడి పాలకమండలి సభ్యులు జి.భాను ప్రకాష్ రెడ్డి అన్నారు. అఖిల భారత విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో బుధవారం మహతి ఆడిటోరియం వేదికగా ఉత్తమ విద్యార్థి అభినందన సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టీటీడీ పాలకమండలి సభ్యులు భాను ప్రకాష్ రెడ్డి, ఎస్వియూ విసి ప్రొఫెసర్ నర్సింగరావు ముఖ్య అతిథులుగా హాజరై శ్రీవెంకటేశ్వర ప్రతిభ పురస్కార్ అవార్డులను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత చదువుకు ప్రాధాన్యాత ఇవ్వాలని, చదువు ద్వారా మాత్రమే సంఘంలో గౌరవం కలుగుతుందన్నారు. ఎంత కష్టమైన చదువును విడిచి పెట్టవద్దని తెలిపారు. నగరంలోని పలు విశ్వావిద్యాలయలు, ప్రైవేటు కళాశాలల్లో ఉత్తమ ప్రతిభ కనబరచిన విద్యార్థిని, విద్యార్థులను శ్రీవెంకటేశ్వర ప్రతిభ పురస్కార్ అవార్డులు ఇవ్వడం చాలా సంతోషమన్నారు. ప్రతి ఏడాది ఇదే విధంగా విద్యార్థులను పురస్కారాల ద్వారా ప్రోత్స హించాలని కోరారు. అనంతరం విద్యార్థిని, విద్యార్థులకు ప్రతిభ శ్రీవెంకటేశ్వర ప్రతిభ పురస్కార్ అవార్డులు, జ్ఞాపికలు ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో దక్షిణ మధ్య క్షేత్ర ప్రచారక్ ఆర్ఎస్ఎస్ భరత్ కుమార్, చాంబర్ ఆఫ్ కామర్స్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కెవి.చౌదరి, డాక్టర్ లక్ష్మీనారాయణ, డాక్టర్ వెంకట రమణయ్య, వై సురేంద్రబాబు, సాయి, సత్యనారాయణ, డాక్టర్ సోమశేఖర్, విద్యార్థినిలు పాల్గొన్నారు.

# చంద్రబాబు పై నమ్మకంతో పరిశ్రమల క్యూ

## - ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్



**కుప్పం,మేజర్ న్యూస్:** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పై నమ్మకంతో పరిశ్రమలు కుప్పానికి వచ్చేందుకు క్యూ కడుతున్నాయని ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ చెప్పారు. బుధవారం కుప్పం మండల పరిషత్ కార్యాలయంలో హొసూరు రాండ్‌స్టాడ్ ఆపరేషన్ పరిశ్రమ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉద్యోగ మేళాలు ఆయన అతిథిగా పాల్గొని మాట్లాడారు. గత ప్రభుత్వ హయాంలో కుప్పంను కనీసం పట్టించుకోకుండా వదిలేయడంతో అభివృద్ధిలో రెండు దశాబ్దాలు వెనకబడిందని కంచర్ల శ్రీకాంత్ అన్నారు. మరలా తెలుగుదేశం పార్టీ 2024 జూన్ 4న అధికారంలోకి రావడంతో అభివృద్ధి పరుగులు పెడుతుందని చెప్పారు. ముఖ్యమంత్రి కుప్పంపై ప్రత్యేక చొరవ పెట్టి పరిశ్రమలను తీసుకొచ్చేందుకు అహర్నిషలు కృషి చేస్తున్నారని చెప్పారు. ఇప్పటికే 16 పరిశ్రమలు రావడం జరిగిందని మరో సంవత్సరంలోపు ఈ సంస్థలు కార్యకలాపాలు ప్రారంభిస్తాయన్నారు. తద్వారా 23,000 మంది యువత స్థానికంగానే కుప్పంలో ఉపాధి పొందే అవకాశం కలిగిందన్నారు. ఈ రోజు కూడా హొసూరు రాండ్‌స్టాడ్ ఆపరేషన్ పరిశ్రమ కుప్పంలో జాబ్ మేళాలను నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. ఈ జాబ్ మేళాలో 33 మంది యువకులు 17 మంది యువతలు ఎంపిక కావడం హర్షించదగ్గ విషయమన్నారు. యువతి యువకులు ఉద్యోగం వచ్చిన తర్వాత తల్లితండ్రులను మరచిపోరాదని సూచించారు. ఈ కార్యక్రమంలో, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ జి.ఎం రాజు, మున్సిపల్ చైర్మన్ సెల్వరాజ్ ,జనసేన పార్టీ ఇంచార్జ్, కాణిపాకం డైరెక్టర్ నరేష్,బీజేపీ ఇంచార్జ్, రెస్కో డైరెక్టర్ తులసినాథ్, ప్రభుత్వ ఆసుపత్రి వైస్ చైర్మన్ భాగ్యలక్ష్మి త్రిలోక్, కడ సభ్యురాలు సుగుణమ్మ తదితరులు పాల్గొన్నారు.





# శ్రీవారిని దర్శించుకున్న పలువురు ప్రముఖులు



**తిరుమల, మేజర్ న్యూస్:** కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. బుధవారం ఉద యం విఐపి విరామ సమయంలో భాజపా ఎమ్మెల్సీ సోము వీర్రాజు, యువ కథానాయకుడు బెల్లం కోండ శ్రీనివాస్, సినీ నటుడు సత్య ప్రకాష్‌లు వేర్వేరుగా కుటుంబ సభ్యులతో కలసి స్వామి వారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శన అనంతరం ఆలయ రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదశీర్వచనం అందించగా ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేసి పట్టువస్త్రంతో సత్కరించారు.

# కార్తీక మహాదీపోత్సవం ఏర్పాట్లను పరిశీలించిన టిటిడి జేఈవో

**తిరుపతిబ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతిలోని టీటీడీ పరిపాలన భవనం ప్రాంగణంలోని పరేడ్ మైదానంలో నవంబరు 14వ తేదీ టీటీడీ నిర్వహించనున్న కార్తీక మహాదీపోత్సవం ఏర్పాట్లను జేఈవో వి. వీరబ్రహ్మం బుధవారం సాయంత్రం అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జేఈవో మాట్లాడుతూ, తిరుపతిలో నిర్వహించే దీపోత్సవానికి విస్తృత ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న భక్తుల కోసం ఎస్వీబీసీ ఈ కార్యక్రమాన్ని ప్రత్యక్ష ప్రసారం చేస్తుందన్నారు. సాయంత్రం 5.30 గంటలకు వేద స్వస్తితో దీపోత్సవం ప్రారంభమవుతుందని, అనంతరం దీప ప్రశస్తి, విష్వక్సేన పూజ, పుణ్యాహవచనం, విష్ణుసహస్రనామ పారాయణం, మహాలక్ష్మీ పూజ, దీప లక్ష్మి నృత్యరూపకం, గోవిందనామాలు, చివరగా కుంభ హారతితో రాత్రి 8.30 గంటలకు ముగుస్తుందన్నారు. ఈ కార్యక్రమం సజావుగా జరిగేలా అన్ని విభాగాలతో సమన్వయం చేసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిపిపి కార్యదర్శి శ్రీరామ్ రఘునాథ్, ఎస్వీబీసీ సీఈవో డి.ఫణికుమార్ నాయుడు, ఎస్ఇ మనోహరం, విజివో గిరిధర్, అన్నమాచార్య ప్రాజెక్టు సంచాలకులు డాక్టర్ లత తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ గ్రామ,మండల కమిటీ, క్లస్టర్, యూనిట్, బూత్ సభ్యులు ప్రమాణ స్వీకారం



**నగరి, మేజర్‌న్యూస్:** నగరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు జరిగిన నూతనంగా ఎన్నికైన తెలుగుదేశం పార్టీ గ్రామ,మండల కమిటీ, క్లస్టర్, యూనిట్, బూత్‌సభ్యులు ప్రమాణ స్వీకారం కార్యక్రమంలో నగరి శాసనసభ్యులు గాలి భాను ప్రకాష్ పాల్గొని నూతనంగా ఎన్నికైన సభ్యులతో ప్రమాణం చేయించి, శుభాకాంక్షలు తెలిపారు.

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి పెట్టుబడులు వరదలా పోటెత్తాలి

**శ్రీకాళహస్తి మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పెట్టుబడులను ఆకర్షించేందుకు సిఐఐ రాష్ట్ర ప్రభుత్వం కలిసి అందాల సాగర నగరం విశాఖపట్టణంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న భాగస్వామ్య సదస్సు విజయ వంతమై రాష్ట్రంలో పెట్టుబడులు వరదలా పోటెత్తాలని తెలుగుదేశం పార్టీ, బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు అభిలషించారు. ఆయన మాట్లాడుతూ విశాఖపట్టణంలో ఈ నెల 14, 15 తేదీలలో సిఐఐ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం సంయుక్తంగా నిర్వహిచబోయే భాగస్వామ్య సదస్సు విజయవంతం కావాలని కోరుతూ శ్రీకాళహస్తి పట్టణం ఏడు గంగల ఆలయంలో అమ్మవారికి ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఈనెల 14, 15 తేదీల్లో విశాఖపట్నంలో నిర్వహిస్తున్న సిఐఐ 30వ భాగస్వామ్య సదస్సు ద్వారా రూ.10 లక్షలు కోట్లు పెట్టుబడి రూపంలో సాధించాలని లక్ష్యంగా చేసుకొని చంద్రబాబునాయుడు వారి మంత్రి మండలి పనిచేస్తున్నదని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వన్నెకుల క్షత్రియ సంక్షేమం అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ మిన్నల్ రవి, తెలుగుదేశం పార్టీ బిసి విభాగంరాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు, శ్రీకాళహస్తి పట్టణ సహకార బ్యాంకు మాజీ ఛైర్మన్ డి.వి.నారాయణ, శ్రీకాళహస్తి పట్టణ కార్యనిర్వాహక కార్యదర్శి వజ్రం కిషోర్, నాయీ బ్రాహ్మణ సాధికార సమితి తిరుపతి పార్లమెంటు సోషల్ మీడియా కన్వీనర్ కోట చంద్రశేఖర్, తిరుపతి పార్లమెంటు నాయకులు మురళీ నాయుడు, చంద్రబాబు, సులేమాన్, కృష్ణమూర్తి, రాజేష్ పాల్గొన్నారు.



## మల్లయ్యపల్లిలో కోటి సంతకాల సేకరణ

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** చంద్రగిరి మండలం మల్లయ్యపల్లి గ్రామంలో కోటి సంతకాల సేకరణ ప్రక్రియ వేగవంతంగా జరుగుతుంది. మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణ చేసేందుకు ప్రయత్నిస్తున్న కూటమి ప్రభుత్వంపై వైఎస్‌ఆర్సిపి నాయకులు మండిపడ్డారు. దీంతో మంగళవారం మల్లయ్యపల్లిలో ఇంటింటికి వెళ్లి వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్మిక విభాగం అధ్యక్షుడు బాలాచ్చారి, వాలంటరీవింగ్ అధ్యక్షుడు సూరి ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రజా వైద్య సేవలను ప్రైవేటుపరం చేయడ వల్ల నిరుపేద విద్యార్థులకు వైద్య విద్య దూరం అవుతుందని వెల్లడించారు. అనంతరం ప్రజలకు కరపత్రాలను పంపిణీ చేసి, వారి నుంచి సంతకాల సేకరణ చేపట్టారు. బాలాచ్చారి, సూరి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వైద్య విద్యను ప్రైవేటుపరం చేసేందుకు కుట్రలు చేస్తుందని ఇది మంచి పద్ధతి కాదన్నారు. ప్రభుత్వం మెడలో వంచైనా నిరుపేదలకు వైద్య విద్యను అందించేందుకు వైఎస్‌ఆర్సిపి ముందుంటుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో వెంకటయ్య, ముని, చంద్ర, గోపి పాల్గొన్నారు.



## క్రాఫ్ట్ కం టూరిజం విలేజ్ ప్రాజెక్టును పరిశీలించిన రాష్ట్ర హస్తకళల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్

**తిరుపతి మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని పానగల్ వద్ద నిర్మాణంలో ఉన్న క్రాఫ్ట్ కం టూరిజం విలేజ్ ప్రాజెక్టును బుధవారం రాష్ట్ర హస్తకళల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ పరిశీలించారు. డాక్టర్ హరి ప్రసాద్ మాట్లాడుతూ పానగల్ క్రాఫ్ట్ కం టూరిజం విలేజ్ స్థానిక హస్తకళల ప్రోత్సాహకానికి గ్రామీణ పర్యాటక అభివృద్ధికి ఒక చిహ్నంగా నిలవనుందని చెప్పారు. ఇప్పటికే దాదాపు 30 రెసిడెన్షియల్ వర్క్ షాపులు నిర్మాణ దశలో ఉన్నాయన్నారు. కళాకారులు తయారీ ఉత్పత్తులను విక్రయించడానికి సుమారు 15 పోరియాలు సిద్ధం చేయబడ్డాయని ఆడియో విజువల్ రూమ్, ట్రైనింగ్ హాల్ దాదాపు పూర్తి కావస్తున్నాయని పేర్కొన్నారు. యాత్రికులను ఆకట్టుకునేందుకు ఫుడ్ కోర్ట్ కూడా ఏర్పాటు చేయనున్నట్లు డార్మెంటరీ వసతి ఇతర పబ్లిక్ సదుపాయాల పనులు త్వరలో ప్రారంభమవుతాయని చెప్పారు. శ్రీకాళహస్తి ప్రాంతీయ పర్యాటకానికి కొత్త ఊపు తెస్తుందని ఈ ప్రాజెక్టును మూడు నెలల్లో పూర్తిచేసేలా అన్ని శాఖలతో సమన్వయం చేసుకుంటూ చర్యలు చేపడతామని తెలిపారు. చైర్మన్ వెంట డిఆర్డిఏ ప్రాజెక్టు డైరెక్టర్ ఆర్ అండ్ బి ఇంజనీర్ సెంట్రల్ హ్యాండీక్రాఫ్ట్స్ అసిస్టెంట్ డైరెక్టర్ తదితరులు పాల్గొన్నారు.



## వినాయక సాగర్ తరహాలో అవిలాల చెరువు అభివృద్ధి

### తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి



**తిరుపతి, మేజర్‌న్యూస్:** వినాయక సాగర్ తరహాలో తిరుపతి రూరల్ మండలం అవిలాల చెరువును అభివృద్ధి చేసి, తిరుపతి నగరానికి తాగునీటి వనరులను సుస్థిరంగా తయారు చేస్తున్నామని తుడా చైర్మన్ డాక్టర్ సి డాలర్స్ దివాకర్ రెడ్డి తెలిపారు. బుధవారం తూడా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో చైర్మన్ బాలన్స్ దివాకర్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. శెట్టిపల్లెలో 68 ఎకరాల తుడ అభివృద్ధి చేస్తోందని, సుమారు 48 నుండి 50 ఎకరాల భూమిలో 1800 ఇళ్లు నిర్మాణం చేపడతాం అన్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా సుమారు 320 రైతులకు లాటరీ పద్ధతిలో స్థలాల కేటాయింపు చేస్తామని ఎలాంటి పక్షపాతం లేకుండా పారదర్శకంగా ఈ ప్రక్రియ కొనసాగుతోందన్నారు. వానాకాలంలో తిరుపతి నగరం మునిగిపోకుండా ఉండేందుకు ప్రభుత్వం ప్రత్యేకదృష్టి సారించిందని పేరూరు నుండి కసింకాల ద్వారా నీటి ప్రవాహం నియంత్రణతో అవిలాల చెరువుల నీటిని నిలువ చేసే ఏర్పాటులు జరుగుతున్నాయన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఐటి శాఖ మంత్రి నారా లోకేష్‌ల ఆధ్వర్యంలో ఈ పనులు వేగంగా కొనసాగుతున్నాయన్నారు. ఎన్ని అడ్డంకులు ఎదురైనా ఆపరేషన్ స్వర్ణ ముందుకు వెళుతుందని, తిరుపతి నగరాన్ని ఆధునిక సదు పాయాలతో అభివృద్ధి చేయడానికి కూటమి ప్రభుత్వం పట్టుబడి ఉందని తెలిపారు. అభివృద్ధి కార్యక్రమాలకు ప్రభుత్వ సబ్సిడీ సదుపాయాలు కూడా అందుబాటులో ఉన్నాయని ప్రభుత్వం పట్ల ప్రజలకు కూడా ఉన్న విశ్వాసం కారణంగా ఐదు కోట్ల మంది సంతోషంగా ఉన్నారని ఈ అభివృద్ధి పయనాన్ని కొనసాగిస్తామని చైర్మన్ డాలర్ దివాకర్ రెడ్డి తెలిపారు.

## కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంది : పులివర్తి సుధారెడ్డి



**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** గత వైసిపి ప్రభుత్వం మిమ్మల్ని ఎంతలా మోసం చేసిందో ప్రతి ఒక్కరికి తెలుసునని, రాష్ట్ర వ్యాప్తంగా ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం ద్వారా 3,00,192 ఇళ్లు మంజూరు చేశామని చంద్రగిరి ఎమ్మెల్యే నాని సతిమణి పులివర్తి సుధా రెడ్డి తెలిపారు. చంద్రగిరి మండలం పరిధిలోని తొండవాడ ఎన్టీఆర్ హౌసింగ్ కాలనీకి విచ్చేసిన ఎమ్మెల్యే పులివర్తి నాని గారి సతీమణి పులివర్తి సుధా రెడ్డి మండల స్థాయి అధికారులు, కూటమి ప్రభుత్వం నాయకులు, కార్యకర్తలు. ఘన స్వాగతం పలకారు. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన పథకంలో తొండవాడ ఎన్టీఆర్ హౌసింగ్ కాలనీలో మంజూరు అయిన ఇండ్లను స్థానిక నాయకులతో కలిసి ఆమె రిబ్బన్ కట్ చేసి గృహప్రవేశం చేశారు. ఆమె మాట్లాడుతూ చంద్రగిరి నియోజకవర్గం వ్యాప్తంగా ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం ద్వారా 9902 ఇండ్లను రాష్ట్ర ప్రభుత్వం. మంజూరు చేసిందని తెలిపారు. రాష్ట్రంలో ఇళ్లు లేనివారికి పక్కా ఇళ్లు మంజూరు చేయాలని ముఖ్యఉద్దేశంతో కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం ద్వారా ఇళ్లు మంజూరు చేశారని చెప్పారు.ఎన్టీఆర్ హౌసింగ్ కాలనీలో 12 కోట్ల రూపాయలతో ఎన్నో అభివృద్ధి పనులు ఎమ్మెల్యే పులివర్తి నాని చేపట్టారని ఆమె వివరించారు. అనంతరం ఎన్టీఆర్ హౌసింగ్ కాలనీలో సమస్యల గురించి స్థానికులను అడిగి తెలుసుకున్నారు. వెంటనే వీధిలైట్లు ఏర్పాటు చేయాలని అధికారులను ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు,కూటమి ప్రభుత్వం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కంచి కామకోటి పీఠాధిపతి ఆశీర్వాదం తీసుకున్న రాష్ట్ర నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్

**తిరుపతి మేజర్‌న్యూస్:** తిరుపతికి విచ్చేసిన కంచి కామకోటి పీఠాధిపతి శ్రీ శ్రీ విజయేంద్ర సరస్వతి స్వామి వారి ఆశీస్సులను రాష్ట్ర నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ రుద్రకోటి సదాశివం బుధవారం స్వీకరించారు. ఆయనతోపాటు సిఆర్కే శేషగిరిరావు నాదస్వర విద్వాంసులు సత్యనారాయణలు ఉన్నారు.



## పేదోళ్ల సొంతింటి కల సాకారం చేయడమే ప్రభుత్వ లక్ష్యం

### ఎమ్మెల్యే విజయశ్రీ

**సూళ్లూరుపేటరూరల్, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ హయాంలో మొదలైన సామూహిక గృహాలకు మళ్లీ ఉమ్మడి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సామూహిక గృహాల ప్రారంభోత్సవ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని సూళ్లూరు పేట నియోజకవర్గంలో మొత్తం 1487 గృహాలు మంజూరు చేయడం జరిగిందని ఆమె పేర్కొన్నారు. ఇందులో భాగంగానే బుధవారం స్థానిక ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ చేతులమీదుగా మన్నారు పోలూరు జగనన్న లే అవుట్ నందు సామూహిక గృహాల ప్రారంభోత్సవ కార్యక్రమం పాల్గొని ఆమె చేతుల మీదుగా గ్రుహా ప్రవేశం జరిగింది. అనంతరం ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సారథ్యంలో ప్రతి పేదవాడి సొంత ఇంటి కల నెరవేరబోతుందని, ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చే దిశగా అడుగులు పడుతున్నాయని తెలిపారు. మిగిలిన గృహాలను కూడా పూర్తిస్థాయిలో పనులు పూర్తిచేసి ప్రతి పేదవాడికి అందజేస్తామని తెలిపారు. పై కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ ఆకుతో రమేష్, అధికార ప్రతినిధి సుధాకర్ రెడ్డి, మాధవ నాయుడు ఏజీ కిషోర్, పిడి శ్రీనివాసరావు, డిఇ దశయ్య, ఏఇ సత్యనారాయణ, లబ్ధిదారులు పాల్గొన్నారు.




## జగన్మోహన్ రెడ్డిని కలిసిన కమలాపతి రెడ్డి

**బంగారుపాలెం, మేజర్‌న్యూస్:** మండలంలోని కల్లూరుపల్లి గ్రామానికి చెందిన కమలాపతి రెడ్డి ఎన్నో సంవత్సరాలుగా మన మాజీ ముఖ్యమంత్రి, జగన్మోహన్ రెడ్డిని కలవడాన్ని ఒక ఆశయంగా పెట్టుకున్న నాకు ఈరోజు కలవటానికి అవకాశం వచ్చి కలవడం జరిగినది. జగనన్న యొక్క అభిమానం, ఆప్యాయత చూసిన తర్వాత జీవితాంతం జగన్మోహన్ రెడ్డికి వీరాభిమాని గా, వీర విధేయుడుగా ఉండడం నాకు ఎన్నో జన్మల పుణ్యఫలంగా భావిస్తున్నాను.





# కేంద్ర మంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మ కు స్వాగతం పలికిన కోలా ఆనంద్

**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్:** తిరుపతి పర్యటనకు విచ్చేసిన నరసాపురం పార్లమెంట్ సభ్యులు, కేంద్ర ఉక్కు భారీ పరిశ్రమలు శాఖసహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస్, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పివిన్ మాధవ్ కి బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా ఆనంద్ స్వాగతం పలికి అనంతరం కలత్తూరు గ్రామస్థులు వరద ప్రభావితం గురించి మంత్రికి వివరించడం జరిగింది, కేంద్ర మంత్రి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి తగు న్యాయం చేస్తానని తెలియజేశారు. బిజెపి రాష్ట్ర మహిళా మోర్చా నిషిధ రాజు అభినందన సభలో రాజ్యసభ సభ్యులు పాక సత్యనారాయణ, శాసనమండలి సభ్యులు సోము వీర్రాజు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సన్నారెడ్డి దయాకర్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు సామంచి శ్రీనివాస్, మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి మరియు నాయకులతో కలిసి కార్యక్రమంలో పాల్గొన్నారు.

# వేద పారాయణదార్ పోస్టులపై వైసీపీ నేతల సిగ్గుమాలిన గగ్గోలు

**ప్రభుత్వానికి, టీటీడీ బోర్డు మెంబర్లకు ఫేక్ ఈ-మెయిల్ లు సృష్టించి ఫిర్యాదులు**

**- ఫేక్ "ఈ-మెయిల్ ఐడీ"లపై టీటీడీ నిఘా విభాగం విచారణ చేయాలి**

**- శ్రీ తాతయ్య గుంట గంగమ్మ గుడి చైర్మన్ మహేష్ యాదవ్ డిమాండ్**



**తిరుపతి, మేజర్ న్యూస్:** తిరుమల తిరుపతి దేవస్థానం(టిటిడి)పై వైకాపా బ్యాచ్ ఫేక్ ఈ-మెయిల్స్ రాజకీయానికి తెరతీసిందని తిరుపతి నియోజకవర్గ తెదేపా ప్రధాన కార్యదర్శి, శ్రీ తాతయ్యగుంట గంగమ్మ గుడి ఛైర్మన్ నైనార్ మహేష్ యాదవ్ బుధవారం విడుదల చేసిన ఓ ప్రకటనలో పేర్కొన్నారు. టిటిడిలో వైకాపాకు వత్తాసు పలికే బ్యాచ్ సిగ్గుమాలిన గగ్గోలు పెడుతూ.., ప్రభుత్వానికి, టిటిడి బోర్డు మెంబర్లకు ఫేక్ ఈ-మెయిల్ లు సృష్టించి ఫిర్యాదులు చేస్తున్నాయని ఫేక్ "ఈ-మెయిల్ ఐడీ"లపై టీటీడీ నిఘా వర్గం విచారణ చేయాలని డిమాండ్ చేశారు. చైర్మన్ బీఆర్ నాయుడు టీటీడీలో క్షేత్రస్థాయి ప్రక్షాళనకు శ్రీకారం చుట్టిన నేపథ్యంలో అంతర్గతంగా అల్లర్లు, గందరగోళం సృష్టించే విధంగా ఫేక్ ఈ-మెయిల్ ఐడీ లతో ప్రభుత్వానికి తప్పుడు సమాచారాలు అందిస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. టీటీడీలో ప్రస్తుతం భర్తీ చేస్తున్న 700 వేదపారాయణదార్ పోస్టులను తమిళనాడు వారికి కట్టబెట్టేందుకు ప్రణాళికలు సిద్ధం చేసిన టీటీడీలోని వైకాపా సంబంధిత బ్యాచ్ కుట్రలను చైర్మన్ బిఆర్ నాయుడు భగ్నం చేశారన్నారు. ఈ పరిణామాలను జీర్ణించుకోలేని వైకాపా ప్రేరేపిత బ్యాచ్ రెండు రోజులుగా ఏపీ ప్రభుత్వానికి ఫేక్ ఈ-మెయిల్ ఐడీలను సృష్టించి పిచ్చి కూతలు కూస్తున్నాయని ఎద్దేవా చేశారు. గతంలోనూ ఇదేవిధంగా గోశాల, అలిపిరిలో విగ్రహాల విషయంపై మీడియాను, ప్రభుత్వాన్ని పక్కదారి పట్టించేందుకు ప్రయత్నించాయన్నారు.

**రాష్ట్రానికి చెందిన వేద పండితులకు పెద్దపీట వేయడమే చంద్రబాబు లక్ష్యం...**

తెలుగు ప్రాంత వేద పండితులకు పెద్దపీట వేయడమే ముఖ్యమంత్రి చంద్రబాబు లక్ష్యమని, ఆ దిశగానే టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు ఆధ్వర్యంలో ప్రక్షాళన చర్యలు ప్రారంభమయ్యాయని పేర్కొన్నారు. వేదపారాయణదార్ పోస్టుల్లో వైకాపా ప్రభుత్వంలో తెలుగువారికి అన్యాయం జరిగిందని ఆయన గుర్తు చేశారు. తిరుపతి వైకాపా బ్యాచ్ గోశాల పైన, ఆ తర్వాత విగ్రహాల పైన, ప్రస్తుతం వేదపారాయణదార్ పోస్టుల పైన సిగ్గుమాలిన చర్యలకు పాల్పడుతోందని, తిరుపతి ప్రజలు ఈ పరిణామాలను గ్రహిస్తున్నారని మహేష్ యాదవ్ దుయ్యబట్టారు. టీటీడీ నిఘా వర్గం ఫేక్ ఈ-మెయిల్ ఐడి లపై విచారణ జరిపి ప్రభుత్వానికి తప్పుడు సమాచారం చేరవేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని మహేష్ యాదవ్ డిమాండ్ చేశారు.

# తెలుగుదేశం పార్టీ గ్రామ,మండల కమిటీ, క్లస్టర్, యూనిట్, బూత్ సభ్యులు ప్రమాణ స్వీకారం



**నగరి మేజర్‌న్యూస్:** నగరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు జరిగిన నూతనంగా ఎన్నికైన తెలుగుదేశం పార్టీ గ్రామ,మండల కమిటీ, క్లస్టర్, యూనిట్, బూత్ సభ్యులు ప్రమాణ స్వీకారం కార్యక్రమములో పాల్గొన్న లినగరి శాసనసభ్యులు గాలి భాను ప్రకాష్ నూతనంగా ఎన్నికైన సభ్యులతో ప్రమాణం చేయించి, శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్





# వాణిజ్య పన్నుల శాఖలో జరుగుతున్న అన్యాయానికి నిరసన సెగ

**- రాష్ట్ర అధ్యక్షులు కేఆర్ సూర్యనారాయణ**

**తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్:** తిరుపతి వాణిజ్య పన్నుల శాఖ లో పనిచేస్తున్న జాయింట్ కమిషనర్ రవీంద్రనాథ్ రెడ్డి తన దగ్గర పనిచేస్తున్న అటెండర్లను పలు రకాల ఇబ్బందులు పెట్టారని వారి పై కట్టిన చర్యలు తీసుకోవాల్సిందిగా ఉన్నతాధికారులు తెలియజేశారు, అతనిపై ఇప్పటి వరకు చర్యలు తీసుకోకపోవడం తామందరం భోజన విరామ సమయంలో నిరసన తెలియజేస్తున్నట్లు ఏపీ జిఎ రాష్ట్ర అధ్యక్షులు కేఆర్ సూర్యనారాయణ తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగులకు ఎలాంటి సమస్య ఇచ్చిన వాటి పరిష్కారం కోసం పోరాటం చేయడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. రాష్ట్రానికి ఆర్థిక వనరుగా ఉన్న తమ శాఖలో కొందరు అధికారుల కింద స్థాయి వారిని వేధించడం మంచి పద్ధతి కాదన్నారు. పాలన వ్యవస్థలో తమ ఉద్యోగులు సక్రమంగా పనిచేయకపోతే వారి పై చట్టరీత్యా చర్యలు తీసుకోవచ్చు కానీ సంబంధం లేని వాటి పై తమ ఉద్యోగులను ఉన్నతాధికారులను వేధించడం మానుకోవాలన్నారు. అటెండర్లను దూషించి వారిపై చేయి చేసుకున్న రవీంద్రనాథ్ రెడ్డి ని వెంటనే సస్పెండ్ చేయాలని, కార్మికులకు పదోన్నతులు పై సకాలంలో ఇవ్వకుండా కాలయాపన చేసి ఇవ్వడం గురించి తమకు సంజాయిషీ చెప్పాలని డిమాండ్ చేశారు. ఉద్యోగులకు సంబంధించి పలు వివరాలు తెలుసుకొని అనంతరం డాక్టర్ అంబేద్కర్ విగ్రహం దగ్గర నిరసనతో వినతి పత్రాన్ని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు జిఎం రమేష్, జిల్లా అధ్యక్షులు పూర్ణ, కార్యదర్శి గిరిధర్, రాష్ట్ర నాయకులు శ్రీనివాసులు, సుబ్రహ్మణ్యం జి ఎస్ రమేష్ చెన్నకేశవులు సురేష్ తదితరులు పాల్గొన్నారు

# అట్టహాసంగా ఎఎంసి చైర్మన్ ఉయ్యాల ప్రవీణ్ ప్రమాణ స్వీకారం

**- ప్రమాణ స్వీకారానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న**

**- సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ**

**- రాష్ట్ర హస్తకళ చైర్మన్ పసుపులేటి హరిప్రసాద్**

**- మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం**



**నాయుడుపేట, మేజర్ న్యూస్:** నాయుడుపేట ఏఎంసి చైర్మన్‌గా ఉయ్యాల ప్రవీణ్ బుధవారం ప్రమాణ స్వీకారం చేశారు. ఆయనతో పాటు పాలకవర్గ సభ్యులు కూడా నాయుడుపేట పట్టణంలోని ఏఎంసి కార్యాలయంలో ఆవరణలో గిరిజన సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ, మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం, మాజీ మంత్రి పరసారత్నం సమక్షంలో ప్రమాణం చేశారు.నాయుడుపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా జనసేనపార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ ఉయ్యాల ప్రవీణ్ బుధవారం 16మంది డైరెక్టర్లతో కలిసి ప్రమాణస్వీకారం చేశారు. ఏఎంసీ కార్యాలయ ప్రాంగణంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సూళ్లూరుపేట ఎమ్మెల్యే విజయశ్రీ, రాష్ట్ర హస్తకళ చైర్మన్ పసుపులేటి హరిప్రసాద్, మాజీ ఎంపీ నెలవల సుబ్రమణ్యం తదితరులు పాల్గొని నూతనంగా ఏఎంసీ చైర్మన్‌గా పదవి బాధ్యతలు స్వీకరించిన ఉయ్యాల ప్రవీణ్‌ను సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ మాట్లాడుతూ రైతులకు అందుబాటులో ఉంటూ సేవ చేయాలని వ్యవసాయ మార్కెట్ అ త్యంత ప్రతిష్టాత్మకమైందని, దీని పరిధిలో ఖరీఫ్, రబీ సీజన్‌లో వేలహెక్టార్లకు పైగా రైతులు పం టలను సాగు చేస్తున్నారని, వారి సంక్షేమమే ధ్యే యంగా పనిచేసి మంచి పేరు ప్రఖ్యాతులు తె చ్చుకోవాలని ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ ఆకాంక్షించారు. కూటమి ప్రభుత్వంలో రైతులకు రైతులకు ఏ సమస్యలు వచ్చినా పరిష్కరించడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

**-రైతు సంక్షేమానికి కృషి : చైర్మన్ ఉయ్యాల ప్రవీణ్**

రైతు సంక్షేమానికి కృషి చేస్తానని ఏఎంసీ చైర్మన్‌గా ఉయ్యాల ప్రవీణ్ తెలిపారు.నూతనంగా బాధ్యత లు స్వీకరించిన తను ప్రజలకు అందుబాటులో ఉంటానని చెప్పారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ , సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ,తనను చైర్మన్ పదవికి ఎంపిక చేశారని చెప్పారు. తనపై ఉన్న నమ్మకాన్ని వమ్ము చేయ కుండా కూటమి ప్రభుత్వం అభివృద్ధితోపాటు, రైతుల సంక్షేమా నికి కృషిచేస్తామన్నారు. స్వతాహాగా తాను రైతు కుటుంబానికి చెందిన వ్యక్తిగా రైతులకు మేలు చే కూర్చటమే తన ముందున్న లక్ష్యమని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం, మాజీ మంత్రి డాక్టర్ పరసా రత్నం ,మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ రఫీ,ఓజిలి మండల అధ్యక్షులు గుజ్జలపూడి విజయ్ కుమార్ నాయుడు, సిరసం భేటీ విజయభాస్కర్ రెడ్డి నాయుడుపేట జనసేన పార్టీ సీనియర్ నాయకులు అట్లా కృష్ణయ్య,కురుగోండ సోసైటి అధ్యక్షులు డాక్టర్ దార అంకయ్య, ఆరిమేను పాడు సోసైటి అధ్యక్షులు పురుషోత్తం రాజు, తిరుపతి పార్లమెంటు బిసి సెల్ కార్యవర్గ సభ్యులు పాడి వెంకటసుబ్బయ్య యాదవ్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కంకణాల సత్య వరప్రసాద్ నాయుడు, సురేష్ రాజు, రవీంద్ర రెడ్డి, ఎస్ జె రాజేష్ ,లాయర్ సూధకర్ రెడ్డి, పసల గంగా ప్రసాద్, ఏఎంసి డైరెక్టర్లు కాటురు కోటేశ్వరరావు, దువ్వూరు పవిత్ర రెడ్డి, కొండూరు సౌమ్య , సుబ్బారెడ్డి, నాయుడుపేట రూరల్ టిడిపి ఇంచార్జి చంద్రశేఖర్ రెడ్డి, తిరుపతి ముస్లిం మైనార్టీ ఉపాధ్యక్షులు షేక్ ఖలీల్ భాషా, మైలాం మధుసూదన్ రెడ్డి, కొండూరు సురేష్ రాజు, కొండూరు సుబ్రమణ్య రాజు,నన్నురూ వెంకటేశ్వర్లు , ఓజిలి వెంకటయ్య, లాయర్ చెంగయ్య, సురేష్ రెడ్డి,అవధానం సుధీర్, టిడిపి జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.



